స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 65 : : హైద్రాబాద్, శుక్రవారం 10-3-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

మండూక మాంసం వాడకం

న్యూఢిల్లీ మార్చి 9: మనదేశంలో కప్పలమాంసాన్ని వినియోగంలోకి తేవడానికి ప్రచారపద్ధతులు ఏమైనాప్రభుత్వం అవలంబించనున్నదా కప్పల మాంసంలో ఇతర రకాల మాంసంకన్నా పోషకవిలువలు ఇతర విశేషాలు ఏమైనా ఉన్నవా? అని శ్రీవి. పి. నాయర్ నేడు లోకసభలో ప్రశ్నించారు.

వ్యవసాయ ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప వ్రాతమూలకంగా సమాధానమిస్తూ కప్పలమాంసాన్ని తినేఅలవాటు భారత ప్రజలకు లేనందున దీన్ని ప్రచారంలోనికి తెచ్చే ప్రతిపాదన ప్రభుత్వం ముందు ఏదీ లేదని కోళ్ళ మాంసంవలెనే దాదాపు కప్పలమాంసం ఉంటుందని చెప్పారు.

పడకసౌకర్యాలుగల రైలు పెట్టెల ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 9: పడక సౌకర్యాలుగల కొత్తనమూనా రైలు పెట్టెలు 1960 ఏప్రిల్ నుంచి 1961 జనవరివరకూ 181 థ్రాయిడు గేజ్‌పై 1960 ఏప్రిల్ నుంచి 1961 ఫిబ్రవరి వరకూ ఇట్టివే 78 మీటరుగేజ్‌కు నిర్మించబడ్డాయి. 1961 మార్చి ఆఖరులోగా మరో 80 మీటరుగేజ పడకపెట్టెలు తయారుకాగలవు. నిద్ర సౌకర్యాలు గలబ్రాడుగేజ్‌రైలు పెట్టెలలో 75 సీట్లు. 75 బెర్తులూ. మీటరుగేజ పెట్టెలో 64 సీట్లు, 54 బెర్తులూ వుంటాయి ఊరకం బ్రాడుగేజపెట్టెలు పెరంబూరులోని ఇంటెగ్రల్ కోచ్ ఫాక్టరీలోనూ, మీటరుగేజ పెట్టెలు దక్షిణ, పశ్చిమ రైల్వేల వర్క్‌షాపులలోనూ తయారవుతున్నాయని నేడు లోకసభలో వెల్లడిచేయబడింది.

సమితితో తెగదెంపులకు కాంగో ప్రభుత్వం బెదరింపు

రాజేశ్వర్ దయాళ్‌ను ఉపసంహరించాలని డిమాండ్

లియోపాల్డువిల్లి, మార్చి 9

సమితి కార్యదర్శి ప్రత్యేకప్రతినిధి రాజేశ్వర్ దయాళ్‌నుఉపసంహరించనిచో ఐక్యరాజ్య సమితితో అన్ని సంబంధాలుతెగ తెంపులు చేసుకోబడగలవని కాంగో ప్రభుత్వం హామర్ షెల్డుకు ఏడు డిమాండ్లు గల టెలిగ్రాము ను పంపినది.

సమితి సైనికులు ఆయుధాలు ధరించి లియోపాల్డువిల్లి వీధులలో గస్తి తిరుగరాదని సమితి సైనికవర్గం కాంగోలో ఆక్రమించిన అన్ని స్థావరాల కాంగో సైన్యానికి అప్పగించాలని సమితిఎయిర్ ట్రాఫికును కాంగో ప్రభుత్వం కంట్రోలు చేయగలదని, మటాడి రేవు సమితి అవసరాలకు ఇవ్వబడదని గతవారం మటాడిలో కోలుత కాల్పులు జరిపింది కాంగో సైనికులేనని రాజేశ్వర్ దయాళ్ రిపోర్టు పంపినందుకు ఈ మాపణ చెప్పుకోవాలనీ సమితి దయాళ్‌స్థానే మరొక నిష్పాక్షికుని నియమించాలని కాంగో ప్రభుత్వం కోరింది.

కాంగోలోని సమితి ప్రత్యేక ప్రతినిధి రాజేశ్వర దయాళ్‌కు కాంగో ప్రభుత్వ అధికారులకు మటాడి రేవును సమితి సైనిక వర్గానికి స్వాధీనంచేసే విషయమై జరిగిన సంప్రదింపులువిఫలమైనవి.

కాము ఉన్న కిటోనా స్థావరంపై దాడి జరిగే పక్షంలో ప్రతిఘటించబోమని సమితి యొక్క సూడాన్ సైనికులు తెలిపారు. ఇంతకు క్రితం మటాడి వద్ద జరిగిన ఘర్షణలో కాము కోరిన విధంగా సమితి అధికారులు సైన్యాన్ని, ఆయుధ సామాగ్రిని వంపలేదని అందువల్ల ఇప్పుడు ఈ వైఖరిని అవలంబిస్తున్నామని తెలిపారు. కటాంగా లోని సమితి మొరాలో సైనికులు సమితి సైన్యాధ్యక్షవర్గంఉత్తర్వుల పాటింపనిరాకరించిన విషయంగూడా పత్రికా పాఠకులు ఎరుగుదురు. రెండ్రోజుల్లో తగిన సైనిక సహాయం లభించనిచో ఇక్కడ సమితి వర్గాలు తమ బలాలన్నింటిని లియోపాల్డు విల్లిలోనే కేంద్రీకరించుకొని తమ ప్రయోజనాల రక్షించుకొనక తప్పదు.

భద్రతా మండలి తీర్మానానికి భిన్నంగా 19 మంది బెల్జియం సైనిక అధికారులు కాంగోలోని సైన్యానికి నాయకత్వం వహించి శిక్షణ ఇవ్వడానికై థైస్‌విల్లి క్యాంపుకు వచ్చారు మొత్తం 81 బెల్జియం సైనికాధికారులు కాంగో సైన్యంలో పనిచేస్తున్నారట.

హైద్రాబాద్, మార్చి 9

గత సంవత్సరము మొదటి 11 నెలలలోను రాష్ట్రములో 2వేలమందికి పైబడి ఆత్మహత్య చేసుకున్నారని అసెంబ్లీప్రశ్నోత్తరాల సమయములో హోంమంత్రి శ్రీ ఎం. నరసింగరావు తెలిపారు

ఆత్మహత్యల సంఖ్య లో గుంటూరు, మహబూబ్‌నగర్ జిల్లాలు అగ్రస్థాయిలో ఉన్నాయట. ఆ జిల్లాల్లో 168శాతమున ఆత్మహత్యలు జరిగాయి. హైదరాబాదు నగరములో జరిగిన ఆత్మహత్యలు 6శాతమాత్రమేనని హోంమంత్రి చెప్పారు.

నిరుద్యోగ బాధతో జరిగే ఆత్మహత్యల్ని నిరోధించడానికి ఏమి చేస్తున్నారన్న ప్రశ్నకాయన పంచవర్ష ప్రణాళికల ఉద్దేశము చెప్పారు

టిబెట్ విముక్తి తోడ్పడ దలైలామా విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలకు

న్యూఢిల్లీ, మార్చి 9

టిబెట్‌పై చైనా జరిపిన దురాక్రమణను ఖాళీ చేయించ వలసినదిగా దలైలామా ఐక్యరాజ్య సమితి సభ్యదేశాలకు విజ్ఞప్తి చేశారు. టిబెట్‌ను చైనా దురాక్రమణచేసి రేపటికి రెండు సంవత్సరాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా దలైలామా సమితికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ కోటంరాజు రామారావు అస్తమయం

ఆంగ్లపత్రికా రచనలో సిద్ధహస్తుడైన ఆంధ్ర ప్రముఖుడు

పాట్నా, మార్చి 9

ఆంగ్లపత్రికా రచనలో ఆరితేరిన ప్రఖ్యాతాంధ్రుడు, నేషనల్ హెరాల్డు (లక్నో), సెర్చిలైట్ (పాట్నా) పత్రికల మాజీ సంపాదకుడు శ్రీ కోటంరాజు రామారావు (65) ఈ ఉదయం రైలుప్రయాణంచేస్తూ మృతి చెందారు.

పాట్నానుండి ఆయన లక్నోకు ప్రయాణంచేస్తూ రైలులోనే బుజార్ అను ప్రదేశం సమీపాన ప్రాణాలు విడిచినట్లు ఇక్కడికి వార్త చేరింది. శ్రీ రామారావు చాలా కాలంగా వ్యాధిపీడితులై పాట్నా మెడికల్ కాలేజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన తన కుమారుల్లో ఒకరిని కలిసేందుకు లక్నోకు బయలుదేరారు. ఆయన మరణించిన సమయంలో ఆయన వెంట ఒక కూతురు, ఒక పాట్నాజర్నలిస్టు కూడా ఉన్నారు.

కారులో ఆయన భౌతికకళేబరం అంత్యక్రియలకై పాట్నాకుతేలబడింది.

.....

పదవతరగతి విద్యార్థి ఆత్మహత్య

నికింద్రాబాద్, మార్చి 9

స్థానిక ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న 17 యేండ్ల వయస్సుగల ఒక విద్యార్థి నిన్న ఉదయం విషం పుచ్చుకొని ఆత్మహత్యచేసుకొన్నట్లు తెలుస్తున్నది. పిల్లవాడు తాను ప్రపంచంనుంచి సెలవుతీసుకొంటున్నట్లు అందరికి నమస్తేచెబుతూ ఒక చీటీ వ్రాశాడట. దానిలో అతను యీనిర్ణయం తీసుకోడానికి గలకారణం వివరించలేదు. గోపాలపురము పోలీసు సర్కిల్ యినస్పెక్టర్ ఆత్మహత్యజరిగిన చోటికివెళ్ళి దర్యాప్తు ప్రారంభించారు. తర్వాత వారు పిల్లవాని శవాన్ని పరీక్ష నిమిత్తం ఆస్పత్రికి పంపారు.

విద్యార్థుల ఎంపిక చేయడానికి కమిటీల ఏర్పాటును సమర్థించారు విద్యాసౌకర్యాలను విస్తృతాయిని పెంపొందించడంతోపాటు ఉపాధ్యాయుల ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వము అభివృద్ధి పరచవలుస్తున్నదన్నారు విద్యామంత్రి.

తృతీయ ప్రణాళికలో 200 సహకారసేద్యసంఘాలనిర్వహణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిందని బడ్జెట్ డిమాండ్లను ప్రతిపాదిస్తూ మంత్రి ప్రకటన

హైద్రాబాదు, మార్చి 9

"తృతీయ ప్రణాళికా కాలమందు రాష్ట్రంలో20 పైలట్ ప్రాజెక్టులక్రింద 200 సహకార సేద్యం సంఘాలను నిర్వహించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టింది".

సహకార పద్దుక్రింద బడ్జెటు డిమాండ్లను ప్రతిపాదిస్తూ రాష్ట్రశాసన సభలో సహకారమంత్రి శ్రీకల్లూరి చంద్రమౌళి పై విషయాన్ని ప్రకటించారు.

20 పైలెట్ ప్రాజెక్టులందు ప్రతి జిల్లాలో ఒకటి స్థాపింపబడునని, దానిక్రింద 10 సహకార సేద్య సంఘాలుంటాయని, ప్రాజెక్టు పథకంక్రింద కాకతేరే సహకార సేద్య సంఘాలు అధికంగా వీలయినన్ని స్థాపించవచ్చని, తృతీయ ప్రణాళికలో సహకార సేద్యమునకు మిక్కిలి ప్రముఖస్థాన మివ్వబడిందని మంత్రి శ్రీ కల్లూరి తెలిపారు.

అధికోత్పత్తికి సహకారసేద్యమే మార్గాంతరం

"మనదేశంలో అధికరైతులు చిన్నచిన్న భూకమతాలను కలిగియున్నందున అధునాతన సాంకేతిక పద్ధతులద్వారా వ్యవసాయోత్పత్తిని అధికం చేయుట చాలా కష్టం. వ్యవసాయోత్పత్తి అధికంచేయుటకు మనదేశ పరిస్థితుల దృష్ట్యా సహకార సేద్యమే మార్గాంతరం".

రాష్ట్రంలో హెచ్చుసంఖ్యలోనున్న వ్యవసాయ కార్మిక సహకార సంఘాలను పునర్నిర్మించి వాటిని సంపూర్ణంగా సహకార సేద్యము నందు వినియోగించు విషయాన్ని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయనచెప్పారు. ప్రస్తుతం మనరాష్ట్రంలో9558వ్యవసాయకార్మిక సహకార సంఘాలున్నవి.

పరపతి సౌకర్యాలు

వ్యవసాయాభివృద్ధి పథకంలో పరపతి సౌకర్యం ముఖ్యాతి ముఖ్యమైనదికనుక ద్వితీయ ప్రణాళి కాంతమున 20 లక్షలున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యత్వ మును 20 లక్షలవరకు పెంచుటకు నిర్ణయించ నయినదని. అప్పుడు సభ్యత్వ సంఖ్య గ్రామీణ కుటుంబాలందు 66 శాతంవరకు వెరుగుతుందని శ్రీ చంద్రమౌళి అన్నారు. వ్యవసాయ నారులనందరిని సహకారం క్రిందికి తెచ్చు ఉద్దేశములో దీనితో రెండవదశ పరిపూర్తిఅవుతుంది. వ్యవసాయోత్పత్తిని పెంచుటకు అధిక వ్యవసాయ కుటుంబాలను సహకారం క్రిందికి తెచ్చి వారికి పరపతి, తదితర సౌకర్యాలను కలిగించాలి.

తృతీయ ప్రణాళికాంతము వరకు రాష్ట్రమందలి రైతులందరికి పరపతి సౌకర్యాలు కల్పించుటకు. రు. 200 కోట్లు అవసరం. 1956 మొదలు 15 సంవత్సరాలలో వ్యవసాయ దారుల పరపతి అవసరాలతదు 50 శాతం వరకైనా తీర్చు ఉద్దేశంతో తృతీయ ప్రణాళిక చివరి సంవత్సరటారెట్ రు.66 కోట్లుగా (రు. 63 కోట్లు స్వల్పకాల ఋణాలకు, రు. 8 కోట్లు దీర్ఘకాల ఋణాలకు) నిర్ణయించబడిందని. ద్వితీయ ప్రణాళిక తుది సంవత్సరం రు. 26 కోట్లు అవసరముంటుందని వూహించబడుచున్నదని. యిది 89 శాతం ఉంటుందిగనుక తృతీయ ప్రణాళికాంతానికి 60 శాతం తీర్చు ఉద్దేశంతో చివరి సంవత్సరటార్గెట్ రు. 66 కోట్లు నిర్ణ

(చివర పేజీ చూడుడు)

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య 9వ తేదీన సెక్రటేరియట్‌లో ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్‌కు ప్రారంభోత్సవం చేశారు.

ఇండియా, బెల్జియం పోటీ ప్రతిష్టంభన

సమితి ఆర్థిక సాంఘిక వ్యవహారాల మండలి సీటుకు

న్యూయార్కు, 9

ఐక్యరాజ్య సమితికి చెందిన ఆర్థిక సాంఘిక వ్యవహారాల మండలిలో ఎన్నిక కాకుండా మిగిలిన ఒక్క స్థానానికి ఎన్నిక నిమిత్తం ఇండియా-బెల్జియంల మధ్య ఏర్పడిన ప్రతిష్టంభన తొలగనందున ఎన్నికలు తాయిదా వేయబడ్డాయి.

ఈ ఎన్నికల్లో మూడింట రెండు వంతుల మెజార్టీ వస్తేనే గెల్చినట్లు ఐక్యరాజ్య సమితి మునుపు డిసెంబరులో తాయిదా పడేముందు కూడా యీ ఎన్నికకు ప్రయత్నాలు జరిగి ప్రతిష్టంభన ఏర్పడింది. ఇప్పుడు కూడా ఆ ప్రతిష్టంభన తొలగలేదు.

నిన్న జరిగిన ఓటింగ్ లో ఇండియాకు 46 ఓట్లు, బెల్జియంకు 45 ఓట్లు వచ్చాయి.

విద్యాశాఖ పద్దులకు అసెంబ్లీ ఆమోదం

గ్రాంట్స్ కమీషన్ స్కేళ్ల అమలుగూర్చి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని విద్యామంత్రి వెల్లడి

హైద్రాబాద్, మార్చి 9

మనరాష్ట్రంలోనిప్రభుత్వ మరియు ప్రయివేటు కళాశాలలలోని అధ్యాపకులకు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ ప్రతిపాదించిన వేతనములు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగానే ఉన్నదని ఈ సందర్భంగా గ్రాంట్సు కమిషన్‌నుండి ప్రభుత్వం కొంత సమాచారాన్ని కోరినదని ఆ తర్వాత ఈవిషయమై నిర్ణయము తీసుకోబడుతుందని విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు తెలిపారు.

రాష్ట్రశాసన సభలో తమ శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ వీరు పై విషయాన్ని తెలిపారు. అన్ని కోత ప్రతిపాదనలు తొలగించివేయబడి విద్యాశాఖ డిమాండ్లు నేడు అసెంబ్లీచే ఆమోదింపబడినవి. గ్రాంట్స్ కమిషన్ తన వేతనపు స్కేళ్ళ అమలు పరచడానికి రెండవ ప్రణాళికా కాలంలో అవి అమలు పరచబడిన తేదీనుండి అయిదుసంవత్సరాల వరకు మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తానన్నదని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వానిని అమలుపరచ మొదలిడిన ఆ గ్రాంటు లభించ గలదో లేదో తెలుసుకో బడుతున్నదన్నారు శ్రీ పట్టాభి రామారావుగారు. ఇందువల్ల ప్రభుత్వానికి ఏటా రు. 24 లక్షలు అదనముగా వ్యయం కాగలదు. కళాశాలల్లో మాతృభాషను బోధనాభాషగా ప్రవేశ పెట్టడంలో తమకుఅభ్యంతరము లేదన్నారు విద్యా మంత్రి. అయితే త్వరపడకుండా విద్యాస్థాయి పడిపోకుండా చేయాలని కోరారు. నేడు ఇంగ్లీషులో బోధనకోరేవారి సంఖ్య తగ్గడంలేనని సూచించారు.

తెలుగులిపి సంస్కరణ కమిటీ ఈమధ్యనే ప్రభుత్వానికి అందినదని ప్రభుత్వం ఈ కమిటీ సూచనలపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోదలుస్తున్నదన్నారు. మూడవ ప్రణాళిక ముగిసేలోగా తెల్గుకు ఒకపాలిటెక్నిక్ ఏర్పరుంచ బడగలదని తెలిపారు. ఇంజనీరింగ్‌లాంటి వృత్తి కళాశాలలకు

ఆంధ్రదేశమంతటా ఆబాలగోపాలాన్ని ఆనందతరంగడోలికలలో అలరిస్తున్న ఉత్తమ పౌరాణిక చిత్రం

నేడే సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల

శ్రీరాజరాజేశ్వరి పిలిం కంపెనీవారి

ఉషాపరిణయం

(బాణాసురుడు)

దర్శకత్వం కె.బి.నాగభూషణం

ఈస్టిండియా రిలీజ్

రాయల్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.

ఆటలు: 2-30; 6-00; 9-30 గం॥

మరియు మార్కండేయ - వరంగల్ శ్రీప్రభాత్ - నిజామాబాద్ నాగేశ్వర్ - కొత్తగూడెం రోజ్ - కరీంనగర్ రాధాకృష్ణ - మహబూబ్‌నగర్ జైహింద్ - గూర్యాపేట ప్రేమ్ - నల్గొండ

—ఈస్టు ఇండియా రిలీజ్.

(Trupix)

తాజ్ పవర్ లూమ్స్

* బలిష్టమైన అత్యధునాతన పద్ధతులలో తయారు చేయబడినవి.
* పెద్ద పెద్ద లాన్డ్రీ బిల్లులలో బహుదోషము మగ్గములకంటె శ్రేష్ఠమైనవి.
* చేనేత పరివారాలకే మొగ్గపొందు చున్నవి.
* సరసమైన ధరలు:

వివరములకు:-

తాజ్ టెక్స్‌టైల్స్

ఇంజనీర్స్ అండ్ డీలర్స్

ఆఫీసు:- 5, పాస్కల్ స్ట్రీట్, గాంధీయవీధి, బొంబాయి-9.

వర్క్‌షాపు:- బుల్లాటీ వీధి, థ్రైరాజ్‌భాయ్ లేన్, బొంబాయి-9.

(Saba)

ఒరిస్సాలో మధ్యాంతర ఎన్నికలు

నెహ్రూ లండన్‌నుండి వచ్చిన తర్వాతే తుదినిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 9

ఒరిస్సాలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టిన తర్వాత ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితులను నేడు కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు రెండు గంటలపాటు చర్చించింది.

కాంగ్రెస్ మధ్యాంతర ఎన్నికల నపేక్షించుటా? లేక రాష్ట్రపతి పాలను 1962 సాధారణ ఎన్నికలవరకు పొడిగించుమని కోరుటా? అనునదే నేటి చర్చలందు ముఖ్యాంశముగా యుండినట్లు తెలిసింది. అయితే యీ విషయమై నెహ్రూ లండన్‌నుండి తిరిగి వచ్చిన తర్వాతనే అంతిమ నిర్ణయం చేయుటకు నిశ్చయించబడిందట

మధ్యాంతర ఎన్నికలు సంభవమని ఎలక్షన్ కమిషన్ భావించినట్లయితే ఒరిస్సా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సూచించిన రీతి మధ్యాంతర ఎన్నికలకు అధిష్ఠానవర్గం సమ్మతించనున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది.

పంత్ మృతికి సంతాపం

పండిత్ గోవింద్ వల్లభ్‌పంత్ మృతికి కేంద్ర పార్లమెంటరీ బోర్డు నేడు సంతాపం వెలిబుచ్చింది.

గత 6 సంవత్సరాలనుండి పండిత్ పంత్ నివాస గృహంలోనే జరుగుచున్నట్టి యీ బోర్డు సమావేశం నేడు ఏ. ఐ. సి. సి. కార్యాలయంలో నిర్వహింపబడినది. బోర్డు సభ్యులుగా లేకున్నా అధిష్ఠాన వర్గం పరిష్కరించు అన్ని ముఖ్య సమస్యలందు శ్రీ పంత్ సలహాల నిచ్చేవారు.

శ్రీ సత్యనారాయణ
(డిప్టీ కలెక్టర్) భువనగిరి
వ్రాయుచున్నారు. డాక్టర్ లుఖ్మాన్‌గారు నా భార్య కంటి పరీక్ష చేసి, ఒక కంటి అద్దములు తోడుఇచ్చిరి. కండ్లకు హాయినిచ్చుచున్నది. వీరి కండ్ల పరీక్ష అనుభవముగల అధునాతనమైనది కంటి పరీక్ష నిమిత్తమై వీరు అధునాతన పరికరములు ఎల్లయు సమకూర్చుకున్నారు. వీరి భువనగిరి వ్యాపారులో సుమారు రెండువందల కన్న అధిక ప్రజల నేత్రరోగములు పరీక్షించిరి. పరీక్షింపబడిన యీ ప్రజలందరికి ఆరోగ్యమై సంతృప్తి గలిగినట్లు వారు తెల్పి చాలా సంతోషమైనది. నేనును నా అనుభవమువల్ల వీరు గొప్ప ప్రవీణులని తెలిసికొన్నాను.
సం. [ ] తేది. 7-1-1950
మీరును మీకండ్లపరీక్ష చేయించి మీ కనువగు కంటి అద్దములను చేయించుకొనుటకు రాష్ట్రపు ప్రఖ్యాత నేత్ర పరీక్షా నిపుణులు డాక్టర్ లుఖ్మాన్‌గారి సేవను పొందుడు.
మేనేజర్ షోరూం కార్టూనా
డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్
కంటి వైద్య నిపుణులు.
హైద్దాబీసు: "జనతాఆప్టీషియన్"
నిజాంషాహిరోడ్, ఫోన్: 5141
బ్రాంచి ఆఫీసు: ఖదీం షోరూం, సుల్తాన్‌బజార్, ఫోన్ నెం: 5277

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా.
ప్రకటన
హైదరాబాద్ కోఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటీ యూనిట్ వారు శ్రీ టి. వెంకటరామనర్సయ్యగారి జీవితముపై యివ్వబడిన పాలసీల నెంబర్లు: 11688 మరియు 17499 లు పోయినవని ఇందుమూలమున తెలుపనైనది. కావున యీ తేదినుండి ఒక నెల లోపున మాకు ఏవిధమైన అభ్యంతరములు రానియెడల డూప్లికేట్ పాలసీలు యివ్వబడును.
ఆఫీసర్-ఇన్-ఛార్జి.
హనంకొండ
తేది: 9-3-61.

SYLVEX
P.V.C. INSULATED WIRES
వి.ఐ.ఆర్ & సి.టి.ఎస్
సిల్‌వెక్స్ కేబుల్ కంపెని
బొంబాయివారిచే తయారు చేయబడినవి.
సోల్ ఏజంట్లు
New India Trading Corporation
Kerawala Building
Lohar Chawl
BOMBAY-2.

శార్వరి సం॥ ఫాల్గుణ బ॥ అష్టమి రా. 7-35 వ్యోష్ట ప. 3-22 రాహు. 10-57 మో: 12-28 వరకు (శాలివాహన శకము: 19-12-1882)
10-3-1961 శుక్రవారము

"మిత్రుండెక్కుడు కాళ్య ప పుత్రుండనగు నేను నీకు భూసురవర సన్నైత్రి యనుష్ఠించెద నటె పాత్రము గాకుండదే యపార శ్రీకిన్."
— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 35280
10 మార్చి 1961
శుక్రవారము

కామన్వెల్తు ప్రధానుల సమావేశము

లండన్ నగరములో కామన్‌వెల్తు ప్రధాన మంత్రుల సమావేశము ప్రారంభమైనది. ఈ సమావేశానికి కొంతముందుగానే వివిధ దేశాల ప్రధాన మంత్రులు లండన్ నగరమును చేరుకొనినారు. వారితో విడివిడిగా యింగ్లండు ప్రధాన మంత్రి మిస్టర్ మాక్మిలన్ సంప్రదింపులు గావించి యున్నారు. ఈ ప్రాతిపదిక సంప్రదింపులు కామన్వెల్తు సమావేశముయొక్క చర్చనీయాంశములకు సంబంధించి యుండినవి. ఈ సంప్రదింపులను సమావేశములోని చర్చలకు ప్రయోజనకారిగా వింపవలెనని ఇంగ్లండు ప్రధానమంత్రి మిస్టర్ మాక్మిలన్ ఉద్దేశించియున్నారు. కామన్వెల్తు కూటమి ప్రపంచ రాజకీయ రంగము నందలి ఉద్రిక్తతను, సంఘర్షణను తగ్గించవలెనని ఉద్దేశించు చున్నది. ఈ ఉద్దేశము ప్రశంసనీయమైనది. కామన్వెల్తు రాజ్యాలు ప్రపంచ సమస్యలమీద ప్రపంచశాంతికి అనుగుణముగా యేకకంఠముగా మాట్లాడగలిగినచో మిక్కిలి ఉపయుక్తముగా నుండగలదు.

ఈసారి జరుగుచున్న కామన్వెల్తు ప్రధానమంత్రుల సమావేశము మిక్కిలి ముఖ్యమైనది. అందువలననే ఎన్ని యిబ్బందులు ఉన్నప్పటికిని భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ తీరిక గావించుకొని యీ సమావేశానికి వెళ్ళినారు. ఇంగ్లండు ప్రధానమంత్రి ప్రతినిధులు కొన్నిరోజులక్రింద భారత దేశానికివచ్చి శ్రీ నెహ్రూను సందర్శించి, సంభాషించి వెళ్ళిన సంగతి గూడ ఈ సందర్భమున గమనించవలసి యున్నది. కామన్వెల్తు కూటమి ఒక నిర్ణీత విధానమును రూపొందించుకొని ప్రపంచశాంతికి కృషి చేయవలసిన ఆవశ్యకత యీనాడు అత్యంతముగానున్నది. పత్రికలలో మొదటి సమావేశపు వివరాలు కొన్ని ప్రకటితమైనవి. భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ప్రపంచ రాజకీయ పరిస్థితిని సమీక్షించినట్లు వార్తలు తెలుపుచున్నవి. నేటి ప్రపంచ రాజకీయ సమస్యలను గూర్చి శ్రీ నెహ్రూ అభిప్రాయాలు అందరికీ తెలిసియే యున్నవి. కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశము యీ అభిప్రాయాలను యెంత వరకు ఆమోదించగలదో చూడవలసి యున్నది.

ఈ నాడు ప్రపంచమునకు అందోళన కలిగించుచున్న ప్రధాన సమస్య కాంగోసమస్య. ఈ సమస్యను గూర్చి మొట్టమొదటి నుండి శ్రీ నెహ్రూ స్పష్టమైన అభిప్రాయాలను కలిగియుండుటే గాక దానిని ఐక్యరాజ్య సమితి వేదిక నుండియు, యితర వేదికల నుండియు ప్రకటించియున్నారు. కాని కామన్వెల్తులోని కొన్ని రాజ్యాలతో పాటు, మరికొన్ని అగ్ర రాజ్యాలకు యీ అభిప్రాయాలు ఆనాడు రుచించలేదు. ప్రస్తుత పరిస్థితులు శ్రీ నెహ్రూ ప్రకటించిన అభిప్రాయాలే సరియైనవని ఋజువుచేసినవి. ఇప్పుడిప్పుడే అగ్రరాజ్యాలు యీ అభిప్రాయాలను ఆమోదించుటకు సుముఖత్వము ప్రకటించుచున్నవి. కాంగోపార్లమెంటును సమావేశపరచి, పార్లమెంటు అభిప్రాయము ప్రకారము అక్కడి మంత్రివర్గమును ఏర్పాటు చేయవలెనని కొన్ని నెలలక్రిందనే శ్రీ నెహ్రూ ప్రకటించిన అభిప్రాయము చాల ఆలస్యముగా ఐక్యరాజ్య సమితి ఆమోదించినది.

సిరాయుధీకరణ మరియు అణ్వస్త్రాల ప్రయోగ నిషేధ సమస్యలు యీనాడు ప్రపంచ సమస్యలలో ప్రధానమైనవిగా నున్నవి. ఈసమస్యల మీద అగ్రరాజ్యాల మధ్య సరియైన ఒప్పందము కుదిరి అమలు కావలసి యుండును. ఐక్యరాజ్యసమితిభవిష్యత్తు గూడ యీనాడు కొంత ప్రమాదకరమైన పరిస్థితిలోనే యున్నది. అందుచేత సమితి భవిష్యత్ వ్యవస్థను గూర్చి మిక్కిలి జాగ్రత్తగా ఆలోచించి సరియైన నిర్ణయాలు తీసికొనవలసి యుండును. భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ గావించిన సమీక్షలో, యీ విషయాలను గూర్చి తమ నిశ్చిత అభిప్రాయాలను ప్రకటించినారని నిస్సందేహముగా చెప్పవచ్చును.

కామన్వెల్తుకు సంబంధించిన మరొక ముఖ్యమైన సమస్య దక్షిణాఫ్రికా ప్రభుత్వము అనుసరించుచున్న జాతి విద్వేష విధానము. కామన్వెల్తు కూటమిలో శ్వేతరాజ్యాలతో పాటు రంగు జాతుల రాజ్యాలు గూడ సభ్యత్వము కలిగియున్నవి. కామన్వెల్తులో అన్నిఖండాలకు అన్ని జాతులకు ప్రాతినిధ్యమువహించు దేశాలు సభ్యత్వము కలిగియున్నవి. అందుచేత రంగు విచక్షణకు కామన్వెల్తు కూటమిలో స్థానము లేదు. కావున రంగు విచక్షణ జాతి విద్వేషములతో కూడిన విధానాలను అమలుజేయు రాజ్యాలతో కామన్వెల్తులోని యితర రాజ్యాలు ఒక కూటమిగా నుండుట సంభవము కాజాలదు. ఈ విషయమై గత పర్యాయము జరిగిన కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశములో చర్చించుట జరిగినది. తిరిగి యీసారి గూడ యీ సమస్య మిక్కిలి ప్రాధాన్యము వహించగలదు. దక్షిణాఫ్రికా తన జాతి విద్వేష విధానము మార్చుకొనవలసి యుండును. కామన్వెల్తు కూటమిలోని ఇతర రాజ్యాలు జాతి విద్వేషమును రంగు విచక్షణను యెంత మాత్రము సహింపజాలవు.

—...

మునిసిపల్ కార్పొరేషన్ సహాయము

హైదరాబాద్, మార్చి 9

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన సహాయతా సంఘ సమావేశము యీనెల 6న మేయర్ చేంబరులో జరిగింది.

తీర్మానం ద్వారా ఆస్తిని విరాళమిచ్చు అధికారం

పంచాయత్ బోర్డులకు లేదని శాసనసభలో మంత్రి శ్రీ రంగారెడ్డి స్పష్టీకరణ

హైదరాబాదు, మార్చి 9

పంచాయత్ బోర్డులు తీర్మానము ద్వారా తమ ఆస్తిని ప్రజలకు విరాళంగాయిచ్చు అధికారము వాటికిలేదని నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కె. వెంకటరెడ్డికి సమాధానమిస్తూ ప్రణాళికామంత్రి తెలిపారు

నెల్లూరుజిల్లా ఉదయగిరితాలూకా పంచాయతి బోర్డు తన ఆస్తులను1957 ఆగస్టు 8న ఒక తీర్మానము ద్వారా బోర్డు సభ్యులగు శ్రీ జూపల్లి నరసయ్యకు, శ్రీ చిట్టేరి వెంకటసుబ్బయ్యకు యిచ్చిన మాట వాస్తవమేనని ఆయన చెప్పారు.

ఈ విషయంలో నిబంధనలను వివరిస్తూ ఆస్తి విలువ రు. 10,000కుపైలేకున్నక లెక్టర్ అనుమతి పొంది స్థిరాస్తిని ఒకరికి కివ్వవచ్చును కాని విలువ రు. 10వేలను చాటినచో ప్రభుత్వ అనుమతి అవసరమని శ్రీ రంగారెడ్డి అన్నారు.

జిల్లా అటవీ సలహా సంఘములను పునర్నిర్మించాలను సూచనలేవీచేయబడలేదని రాష్ట్ర అటవీ సలహా సంఘమును యేర్పాటుచేస్తూ ప్రభుత్వం యింతవరకే ఉత్తర్వులు జారీచేసిందని ముఖ్యమంత్రి శ్రీ వావిలాలకు తెలిపారు.

శ్రీ జి. రామలింగంప్రశ్నకు సమాధానమిస్తూ వరంగల్ జిల్లా జనగాం సివిల్ వైద్యాలయంలో లేడీ డాక్టర్ లేదని, యీ వైద్యశాలకు ప్రత్యేక లేడీ డాక్టరు ఉద్యోగము కేటాయించబడిలేదని మంత్రి శ్రీ వి. వి. జి రాజు చెప్పారు.

విద్యుచ్ఛక్తి డ్రిల్లులు

తొమ్మిది జిల్లాలలో విద్యుచ్ఛక్తి డ్రిల్లులు లేవని, యితర 11 జిల్లాలలో సరాసరి జిల్లాకు 2 డ్రిల్లులు వున్నవని, ప్రజావసరాలను తీర్చు నిమిత్తం ప్రభుత్వం యీ డ్రిల్లుల సంఖ్యను పెంచుటకు ఉద్దేశించిందని వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ వి. రాజగోపాల్‌కు సమాధానమిచ్చారు.

సూర్యాపేటతాలూకా రోడ్లకు 27 వేలు

1960-61లో నెల్లూరుజిల్లా వరదబాధితుల సహాయార్థం మంజూరుచేయబడిన రోడ్ల వివరాలతోకూడిన ఒక ప్రకటనను ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి రంగారెడ్డి శ్రీఎమ్.మునిస్వామి అడిగినప్రశ్నకు సమాధానంగా శాసన సభలో నుంచారు. సూర్యాపేట తాలూకాలో రెండు రోడ్లకై రు. 27,000 ప్రత్యేకించబడినవనికూడ మంత్రి చెప్పారు.

అనకాపల్లి తాలూకాయందలి వరదకు గురియైన 42గ్రామాలకు 1958లో భూమిరెవిన్యూ బకాయిలు మాఫీయివ్వబడినవని, ప్రస్తుతఫసలితో సహా గతసంవత్సర బకాయిలవసూలును 1961 డిసెంబర్ 1వరకు పొడిగించాలని విశాఖపట్టణం జిల్లాకలెక్టర్ ప్రతిపాదించారని, ఆవిషయంప్రభుత్వ పరిశీలనలో యుందని, వసూలువిషయంలో తమకు ఉచితమనితోచిన రీతి నవలంబించుటకు కలెక్టరుకు ఆదేశలివ్వబడినాయని శ్రీ వావిలాలకు ఉపముఖ్యమంత్రి తెలిపారు.

కృష్ణలంక అగ్నిప్రమాదం

1950 ఆగస్టు 11న అగ్నిప్రమాదంవలన విజయవాడయందలి కృష్ణలంకలో 82 గృహాలు దగ్ధమైపోయాయని, ఒక 5సం॥రాల బాలికకూడ మరణించిందని, అస్తినష్టం విలువ రు. 24,466 అని, 82గురు బాధితులకు తలరు 30 ప్రకారం రు. 2460 పంచిపెట్టబడినాయని శ్రీ ఎమ్ నాగిరెడ్డికిఉపముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

జహీరాబాద్ తాలూకా చెరువుల మరమ్మతు

మెదక్ జిల్లా జహీరాబాద్ తాలూకా గోధనపల్లి, కాశింపూర్, పరాస్‌పల్లి, జాగడిమల్కాపూర్, ఎల్గోయి, రామునిచెరువులు మరమ్మతులకై 1958-59లో ఆర్.ఎస్.డివిజన్ ద్వారా సర్వేచేయబడినవని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ జాగారెడ్డికి చెప్పారు. ఎల్గోచెరువు తప్ప మిగత చెరువులకు అంచనాలు సిద్ధంచేయబడినవని, యీ అంచనాలమొత్తాలనుమంజూరుచేయుటకు స్థానిక అధికారులు చర్యలు తీసుకొనుచున్నారనికూడఆయన తెలిపారు

వరంగల్ జిల్లాలో 1959-60 న 354 పనులు చేపట్టబడి 317పూర్తిచేయబడినట్లు శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్‌కు మంత్రి తెలిపారు.

అగ్ని ప్రమాదము, వర్షాలవల్లను నష్టానికి బాధలకు గురి అయిన వారి నుంచి వచ్చిన 29 దరఖాస్తులను పరిశీలించి వారికి రూ. 510లు విరాళంగా యివ్వడానికి సమావేశములో నిర్ణయము తీసుకోబడింది.

మీనవోలు చెరువు

శ్రీ ఎన్. పెద్దన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ఖమ్మంజిల్లా, మధిర తాలూకా మీనవోలు గ్రామ చెరువు నిర్మాణ పనులు కంట్రాక్టరు ఆపు చేయలేదని, వర్షాకాలమువలన అవి ఆపవలసి వచ్చిందని, జనవరి 1961 వరకు పూర్తి చేయుటకు కంట్రాక్టరు అంగీకరించి యుండెనని, ఇతర ఏజన్సీలవల్ల పనిని పూర్తిచేయించు ప్రతిపాదన లేదీలేదని మంత్రి చెప్పారు.

ఖమ్మంమెట్టు సమీపాన మున్నేరు నదిపై నుండి తీయబడిన కాలువకు బాచవేలిదగ్గర గత సంవత్సరము అతివృష్టివల్ల గండిపడి దానిని బాగు చేయుటకు రు. 6662 ఖర్చు అయినాయని, పనికూడ పూర్తి అయినదని మంత్రి అన్నారు.

ఇతర రాష్ట్రాలనుండి దండకారణ్య ప్రాజెక్టునకు వెళ్ళిన ఆంధ్రులకు సౌకర్యాలుకలిగించుమని అచటి అధికారులు కోరబడలేదని శ్రీ జి. సూర్యనారాయణకు తెలుపబడింది.

లైబ్రరీల సెస్సు రు. 34,633.12

హైద్రాబాద్ పబ్లిక్ గ్రంథాలయాల చట్టం 1955క్రింద 1959-60లో తెలంగాణయందు వసూలు చేయబడిన లైబ్రరీ సెస్సు జిల్లావారీ వివరాలను విద్యామంత్రి లిఖిత పూర్వకసమాధానములో యిచ్చారు. మంత్రి తెలిపిన వివరాలప్రకారం సెస్సురు 34,633.12 వసూలు చేయబడింది. తెలంగాణ జిల్లాలకు ప్రభుత్వ భాగముగా 1960 నుండి రు. 48 948 24 గ్రాంటు చేయబడినవి. ఈ మొత్తము ప్రత్యేకగ్రాంటు ఒక లక్ష కాక యివ్వబడిందని మంత్రి చెప్పారు.

1959-60లో ఎస్. ఎస్. ఎల్. సి. రిజిష్టరులందు తప్పు ఎంట్రీలను చేసిన 60 మంది విద్యార్థులకేసులు విద్యాశాఖ డైరక్టరు కార్యాలయ మందు విచారణలో నుండినవని, యిప్పుడు వాటి సంఖ్య 126కు పెరిగిందని, 91 కేసుల విషయములో చర్యతీసుకోబడిందని మంత్రి తెలిపారు.

విజయవాడ వ్యాయామ శిక్షణ కళాశాల

శ్రీ వి. విశ్వేశ్వరరావు ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ విజయనాడ వ్యాయామ శిక్షణ కళాశాల యాజమాన్యము కళాశాల ప్రాథమిక అవసరాలనుకూడ తీర్చలేక పోయినందున ఒక షో కాజ్ నోటీసు యివ్వబడిందని, 1955-56, 56-57 లోను రసీదు లివ్వకుండ విద్యార్థులనుండి సేకరించబడిన డబ్బు, కళాశాల నిర్వాహక వర్గాధ్యక్షుడు, కార్యదర్శి సేకరించిన మొత్తాలు కాలేజి నిధుల క్రింద క్రమముగా జమకట్టలేదని, ఉద్యోగుల నియామకములో పక్షపాతము చూపబడిందని, పాలకవర్గము విద్యాశాఖ ఉత్తర్వులను ధిక్కరించి శ్రీ కె.సుబ్బారావును తిరిగి ప్రిన్సిపాల్ గా నియమించలేదని, కళాశాలను మళ్ళీ తెరచు నిమిత్తము ఉత్తర్వులిచ్చు ప్రతిపాదనే లేదని చెప్పారు.

రాష్ట్రంలో కార్మిక పరిస్థితి

హైదరాబాదు, మార్చి 9

1960 నవంబరులో రాష్ట్రంలో కొత్తగా 37 ఫ్యాక్టరీలను తెరిచారు. వీటిలో 1676 మందికి ఉద్యోగము లభించింది. 9 సమ్మెలు జరిగాయి. 1120 మంది కార్మికులు పాల్గొన్నారు అందువల్ల 2291 పనిరోజులు వ్యర్థమైనవి. గైరుహాజరు సంఖ్య బట్టలపరిశ్రమలో 10.2 శాతము, ఇంజనీరింగు పరిశ్రమలో 8.7 శాతము సిగరెట్టు పరిశ్రమలో 14.5 శాతము, సిమెంటు పరిశ్రమలో 10.8 శాతము, కాగిత పరిశ్రమలో 8.9 శాతం వున్నది. ఈ నెలలో మొత్తం 868 పారిశ్రామిక ప్రమాదాలు జరిగాయనీ తెలుస్తోంది. అందులో 815 చిన్న ప్రమాదాలకు సంబంధించినవి.

పెద్దప్రమాదాల కారణంగా కార్మికుల నష్టపరిహార చట్టం క్రింద క్రింది మొత్తాలు చెల్లించబడినవి:-

రైల్వేలు రు. 13,850; ఆనకట్టలు 2 కట్టులురు. 6200; విద్యుచ్ఛక్తి రు. 4920; పోర్టులు రు. 6500; ఫ్యాక్టరీలు రు. 18984; ఇతర శాఖలు రు. 5804.

శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి వర్ధంతి

పామర్రు, మార్చి 9

భారతీ సమితి ఆధ్వర్యమున శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో ఇటీవల శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి వర్ధంత్యుత్సవం జరిగింది సభకు శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చాగంటి శరభయ్య, టి. వీరాంజనేయులు, శ్రీ రామలింగారెడ్డిగారి ప్రతిభా వ్యుత్పత్తులను కొనియాడారు.

గౌరవరంలో గిరిజన సహకార వ్యవసాయ సంఘం

హైద్రాబాదు, మార్చి 9

భద్రాచలం తాలూకా గౌరవరంలో కేవలం ఆదివాసుల నిమిత్తం సహకార వ్యవసాయ సంఘం ఒకటి నమోదైనదనీ ఇందులో 52 ఆదివాసి కుటుంబాలు సభ్యత్వం పొందాయనీ ప్రతి కుటుంబానికి 5 ఎకరాల భూమి లభిస్తుందనీ నేడు శాసన సభలో సహకార మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ప్రకటించారు.

ఈ సహకార వ్యవసాయం ఖర్చంతా పూర్తిగా రాష్ట్రమూ కేంద్రమూ భరిస్తాయి. ఇళ్ళు కట్టుకోడానికి, భూమి బాగు చేసుకోడానికి పరికరాలు కొనుగోలుకు ప్రతి కుటుంబానికీ రు. 2300 ఆర్థిక సహాయం లభిస్తుంది.

—...

మంత్రుల టి. ఏలు ఢిల్లీ ప్రయాణాలకైన ఖర్చులు

రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాదు, మార్చి 9

గత సంవత్సరం ఏప్రిల్ మే నెలల్లో ఏ మంత్రి ఎంత ట్రావెలింగ్ అలవెన్స్ పుచ్చుకొన్నదీ వివరిస్తూ నేడు రాష్ట్ర శాసన సభలో శ్రీ శంకరయ్య ప్రశ్నకు జవాబుగా ముఖ్య మంత్రి యీదిగువ వివరాలు తెలిపారు.

ముఖ్యమంత్రి రు. 2118.20, ఉపముఖ్యమంత్రి 1284.70, విద్యామంత్రి 1396 89, పి డబ్ల్యు. డి. మంత్రి 1709.10, ఆరోగ్య మంత్రి, 1530.45 అటవీశాఖమంత్రి 430.63, ఆర్థికమంత్రి 1650 85, సహకారమంత్రి 2079 05, హోంమంత్రి 77 .06వ్యవసాయమంత్రి 194.66, సంఘ సంక్షేమ మంత్రిణి 1079 11, లఘుపరిశ్రమల మంత్రి 1900.91, ప్రణాళికామంత్రి2449 79, మాజీ పరిశ్రమల మంత్రి 1578.10.

శ్రీ పి రాజగోపాల నాయుడు ప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి 196 జూలై - అక్టోబరులమధ్య మంత్రుల ఢిల్లీ ప్రయాణాలకైన మొత్తం ఖర్చుల వివరాలు ఇలా తెలిపారు.

ముఖ్యమంత్రి 1865, ఉపముఖ్యమంత్రి 585, వ్యవసాయమంత్రి 630 ఆరోగ్యమంత్రి 1156, అటవీమంత్రి 405, పి. డబ్ల్యు. డి. మంత్రి 2327. ఆర్థికమంత్రి 1895, సంఘసంక్షేమ మంత్రిణి 732, ప్రణాళికా మంత్రి 1578 మిగిలిన మంత్రులు ఆసమయములో ఢిల్లీ ప్రయాణాలు చేయలేదు. ఈ ప్రయాణాలైనా పార్టీ వ్యవహారాలపై హైకమాండును కలవడానికి జరిపినవిగావని ముఖ్యమంత్రి చెప్పారు.

—

గొల్లపాడు కాలువ

శాసన సభలో మంత్రి వివరణ

హైద్రాబాద్, మార్చి 9

ఖమ్మం జిల్లా గొల్లపాడు కాలువ నిర్వహణ మరామతు పనులు విడివిడిగా చేపట్ట బడవలసి యుండెనని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అన్నారు.

510 ఎకరాల సాగుకై ఖమ్మం జిల్లా మున్నేరు నది ఆనకట్టనుండి గొల్లపాడు కాలువ తీయబడినది. వివరంగా పరిశీలించిన తర్వాత నదికి ఆనకట్టవేసినచో చాలాభాగం రైల్వే వారి మునిగిపోనున్నందున అది సంభవం కాదని తెలిసిందని మంత్రి శ్రీ అల్లూరి చెప్పారు.

ఆనకట్టను, కాలువను ప్రస్తుత పద్ధతిలోనే నిర్వహించుటకు, మరామతు చేయుటకు రు. 50,000ఖర్చుతో పని ప్రారంభించుటకు వరంగల్ కేంద్ర సూపరింటెండింగ్ ఇంజనీరుకు ఆదేశాలు జారీచేయబడినా యని, నూతన ప్రతిపాదన ప్రకారము 285 ఎకరాలు సాగుకాగలదని, తెలంగాణ యందలి అన్ని ఆనకట్టలను, కాలువలను పరిశీలించేందుకు అవసరమగు ప్రత్యేక సిబ్బంది నియామక విషయం ప్రభుత్వ పరిశీలనలో యుందని మంత్రి అన్నారు.

—

చేపలుపట్టేవారికి మరపడవలు

న్యూయార్కు, మార్చి 9

ఆహార, వ్యవసాయసంస్థ తలపెట్టిన ఆకలి విముక్తి ఉద్యమ సహాయార్థం వాకిగాన్ (ఇలినాయ్)కి చెందినఅవుట్ బోర్డు మెరైన్ కార్పొరేషన్ వారు చాలా అవుట్ బోర్డు మోటార్లమ విరాళంగా ఇవ్వజూపారు. వర్ధమాన దేశాల్లో చిన్నతరహా చేపల పడవలకు ఆ మోటార్లను బిగిస్తారు. ఆయిదేళ్ల కార్యక్రమంలో ఆ సహాయం ఏడాదికి ఎన్నో వందలకు పెరుగుతుందని ఆ కార్పొరేషను, ఆహార సంస్థ ఆశిస్తున్నది.

చైనా-రష్యాలతో అమెరికాసంబంధాలు

తీవ్రత సడలించడానికి ప్రయత్నిస్తానుగాని కాళ్ళబేరం ప్రమేయం ఉండదని కెన్నడీ

వాషింగ్‌టన్, మార్చి 9

అమెరికా కమ్యూనిస్టు చైనాల మధ్య తీవ్రతర వాతావరణాన్ని సడలించేందుకు తాను ప్రయత్నించగలనని ఇందుకై చైనాతో కాళ్ళబేరానికి రావడమంటూ ఉండనేరదనీ నిన్న అమెరికా అధ్యక్షుడు కెన్నడీ ప్రకటించాడు.

చైనాలో అమెరికా జర్నలిస్టుల ప్రవేశానికి తగు ఆశాభావం ఉన్నట్లు కనిపించడము లేదనీ ఇటీవల వార్తా చర్చల సందర్భముగా కొందరు జర్నలిస్టుల్ని చైనా ప్రతినిధి కలువ నిరాకరించడము అందుకు తార్కాణముగా ఉందనీ కెన్నడీ అన్నాడు.

రష్యాతో సంబంధాల్ని గురించి ప్రస్తావించి మాస్కోలోని అమెరికా రాయబారి లెవెలిన్ థామ్సన్ రష్యా ప్రధాని కృశ్చేవ్‌తో చర్చలు సాగిస్తున్నాడనీ తనతరఫున చర్చలు సాగించే విషయములో తనకు థామ్సన్ పై విశ్వాసము ఉందనీ కెన్నడీ అన్నాడు. అమెరికా భద్రతకు భంగము వాటిల్లకుండా మాత్రము రష్యాతో వ్యాపారము పెంపొందించుకోడానికి తాను వాంఛిస్తున్నానన్నాడు.

క్యూబాలో ఫిడల్ కాస్ట్రో ప్రభుత్వముతో అమెరికాకుగల విభేదాలు క్యూబా ప్రజలపట్ల అమెరికా ప్రాతికూల్యముగా భావించరాదనీ ఇటీవల క్యూబా ప్రజలకు పోలియో వ్యాధి నిరోధానికై అక్కడి అమెరికా నౌకాస్థావరమునుండి మందులు పంపబడ్డ విషయము యీ విషయములో ప్రస్తావిస్తున్నాననీ కెన్నడీ అన్నాడు.

కెన్నడీ-క్రుమా చర్చలు

నిన్న కెన్నడీ, ఘనా అధ్యక్షుడు ఎన్ క్రుమాతో 9 నిమిషాలు చర్చించిన అనంతరము కాంగో విషయమై ఒక ప్రకటనచేస్తూ కాంగోలో శాంతి స్థాపనకు సమితిని అన్ని విధాలా బలపరచాలన్నఏకాభిప్రాయము ఉన్నట్లు తెలిపాడు. తమ చర్చలు చాలా ప్రయోజనకరముగా ఉన్నాయని కెన్నడీ అన్నాడు.

ఒక ప్రశ్నకు ఎన్. క్రుమా జవాబిస్తూ మటాడీలో తిరిగి ప్రవేశించడానికి అవసరమైతే సమితి బలప్రయోగము చేయవలసి రావచ్చునన్నాడు. ఎన్. క్రుమా ప్రత్యేకముగా న్యూయార్కునుండి యీ చర్చలకై వాషింగ్‌టన్ వచ్చాడు. ఇది అధికార పర్యటన కాకపోయినా కెన్నడీ విమానాశ్రయానికి వచ్చి ఆయనకు స్వాగత మిచ్చాడు.

—

కృష్ణా గోదావరీ నదీ జలాల పునః పంపిణీ

పొరుగురాష్ట్రాల వాదాల్ని తుణ్ణగా పరిశీలిస్తున్నామని శ్రీఅల్లూరి

హైద్రాబాద్, మార్చి 9

కృష్ణా గోదావరీ నదీజలాల పంపిణీ గురించిన మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాల వాదనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికీ తుణ్ణగా పరిశీలిస్తున్నదని నిన్న రాష్ట్ర శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో పి.డబ్ల్యు డి. మంత్రి శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు తెలిపారు.

రాష్ట్రాల పునర్నిర్మాణం దృష్ట్యా యీనదీ జలాల పంపిణీ పునర్విచారణ జరగాలని కోరుతున్నారు. ఈవిషయం గత సెప్టెంబరులో ఢిల్లీలో జరిగిన అంతర్ రాష్ట్ర సమావేశములో చర్చించబడింది. కాని నిర్ణయంకుదరలేదు. అప్పటినుండి మైసూరు, మధ్యప్రదేశ్ మహారాష్ట్ర ప్రభుత్వాలు 1951 ఒప్పందాన్ని మార్చాలని కోరుతున్నాయి.

త్వరలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాభిప్రాయాలు కేంద్రానికి పంపబడుతాయని కూడా శ్రీఅల్లూరి చెప్పారు.

దక్షిణ జపాన్‌లోని బొగ్గుగనిలో అగ్ని ప్రమాదం

82 మంది ఏమయ్యారో తెలియని స్థితి

టోకియో, మార్చి 9

దక్షిణ జపాన్‌లోని ఒక బొగ్గుగనిలో అగ్నిప్రమాదం సంభవించగా 82 మంది బొగ్గుగని కార్మికులు ఏమయ్యారో కనిపించలేదు. 9 మందిని మాత్రం ప్రమాదంనుండి కాపాడారట.

నేడే యీ ప్రమాదం జరిగింది. వివరాలు తెలియరాలేదు.

పంచదార ఎగుమతిలో కలుగుతున్న నష్టం

న్యూఢిల్లీ, మార్చి 9

ఎక్సైజు పన్నుకాక మెట్రిక్ టన్ను చక్కెర ఉత్పత్తికి రు. 7 వందలైతే రు. 4 వందలు మెట్రిక్ టన్ను చొప్పున మ

బాధాకరమును హేయకరము అగు

తామర ఇతర చర్మ వ్యాధులను పోగొట్టుకోండి

శరీరమంతటా అవి పాకిపోవచ్చు

తామర, తీపిదద, దురదలు, మేహ తామరలు వంటివి అంటువ్యాధులు. కుటుంబంలో ఇతరులకు కూడా రావచ్చు. అమృతాంజన్ లిమిటెడ్ వారి రింగ్‌వర్మ్ ఆయింటుమెంటు అట్టి చర్మవ్యాధులను శీఘ్రముగా నిరపాయకరంగా నివారించును.

అమృతాంజన్ లిమిటెడ్ వారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంటు డబ్బా ఒకటి ఎప్పుడూ ఇంట్లో అందుబాటుగా ఉంచుకోండి.

అమృతాంజనము లిమిటెడ్ వారి

రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్

అమృతాంజన్ లిమిటెడ్

14/15, లజ్ పత్ రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1; న్యూ ఢిల్లీ

JWT-AM-R1168

వేలం నోటీసు

1 ఏప్రిల్ 1961 నుండి మార్చి 1962 వరకు నీలోఫరు ఆసుపత్రికి సంబంధించిన సైకిల్ స్టాండు యొక్క కంట్రాక్టు 22 మార్చి, ఉదయం 11 గంటలకు హాస్పిటల్ సూపరింటెండెంటు గారి సముఖమున వేలం చేయబడును.

వేలం పాట పాడగోరువారు, పాట మొదలు పెట్టకమునుపే, డిపాజిటు రు. 25ల మొత్తం రెవెన్యూ డిపాజిట్టుపేర హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ నందుగాని మరియు ఏదైన దాని బ్రాంచి యందుగాని, సూపరింటెండెంటు గారిపేర జమకట్టినట్లు చాలాను ఫారమును చూపవలయును.

వేలమునందు ఎక్కువపాట పాడినవారు ఒక రూపాయి స్టాంపు అంటించి సూపరింటెండెంటు గారికి బాండు వ్రాసి ఇయ్యవలయును. ఈ వేలమునకు సంబంధించిన ఇతర నిబంధనలను సదరు ఆఫీసు పని చేయు కాలమునందు అనగా ఉదయం 10 గం. ల నుండి సాయంత్రం 5 గంటల వరకు పొందవచ్చును.

సం. సూపరింటెండెంటు
నీలోఫర్ ఆసుపత్రి.

టెండర్ నోటీసు

సం॥ 1961—62 నకు

పశాలములో పశువుల ఆహారము, గవర్నమెంటు, కేటిల్ బ్రీడింగ్ అండ్ డైరీఫారం, రాజేంద్రనగర్‌నకు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కావలయును. టెండర్లు 1961 సం॥ మార్చి 25వ తారీఖు సాయంత్రము 4 గం॥ లోపల చేరవలయును. దరఖాస్తు ఫారములు రు. 5-10 న. పై. చెల్లించి సూపరింటెండెంటు క్యాటిల్ బ్రీడింగ్ అండ్ డైరీ ఫారము, రాజేంద్రనగర్ నుండి పొందవచ్చును. దరఖాస్తు ఫారములు ఆఫీసుతెరచియుండు కాలములో అమ్మబడును. టెండర్ ఫారములు ట్రాన్స్‌ఫర్ చేయరు. లైసెన్సు పొందినవారు మాత్రమే దరఖాస్తులు పెట్టవలయును.

నెం.	ఆహారము పేరు	కేటిల్ బ్రీడింగ్ కావలసినది	బ్రయిలర్‌కు కావలసినది	సాల్ట్స్ సెంటర్‌కు కావలసినది
1.	తవుడు	2,20,600	—	—
2.	ఖల్లీ	1,78,740	25,000	4 927
3.	రైస్ పాలిషింగ్	—	15,000	—
4.	నూకలు	—	15,000	—
5.	సెనగలు (Crush)	2,71,815	—	—
6	పత్తి గింజలు	2,13,415	—	—
7.	గోధుమ పొట్టు	2,2 ,620	—	1,404
8.	ఉలవలు	—	—	—
9.	ఉప్పు	45,080	—	—
10.	విటరల్ మిక్చర్	11,450	3,000	550
11.	తెల్లము	23,725	—	—
12.	మక్క జొన్నలు	1,500	20,000	5,018
13.	తైదలు లేక సజ్జలు	1,500	—	1,459
14.	వీట్ మిడ్ లింగ్స్	—	7000	—
15.	చేపపొట్టు		—	1,094

6 వ సంయుక్త వారము

ఇంపైన సంగీతముతో చివరకు మిమ్ముల ఆనందపరచు అద్భుతచిత్రము.

రాజ్‌కపూర్స్:

జిస్ దేశ్ మెగంగా బహతిహై

సంగీతం: శంకర్ జైకిషన్.

దిల్‌షాద్-హైదరాబాదు. & మినర్వా-సికింద్రాబాదు.
3 ఆటలు: 2-00, 5-45, 9 30 3 ఆటలు: 2-30, 6-15, 9-45

మరియు

ప్రకాష్-గుల్బర్గా. దీపక్ లాతూర్. లిబర్టీ-నాందేడ్.

కాంప్లిమెంటరీలు చెల్లనేరవు.

డిస్ట్రిబ్యూటర్స్:- దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్

4 వ సంయుక్త వారము!

దేశదేశాల ప్రతికలచే పొగడబడుచున్న అత్యుత్తమ చిత్రము.

"THE SWORD & THE DRAGON"

అపూర్వ కలియుగ భీముడు

(సోవో స్కోప్- సోవో కలర్)

ప్రత్యేక ఆకర్షణ:

"A MILLION IN A BAG" (కార్టూన్)

అజంతా & దీపక్ మహల్

సికింద్రాబాద్ హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

(Nima) —అన్నపూర్ణా విడుదల.



హైద్రాబాదు-ఎ

శనివారం, మార్చి 11

46.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ. 6-40 భక్తి రంజని: 7 00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 బృందగానం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-30 లలిత్ సంగీత్: కె. రాజలక్ష్మి, 1-50 తె-వా, 2 10 ఉ-వా, 2-20 రవిశంకర్ సితార్, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

3-45 బాలానందం 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 పుస్తకసమీక్ష (ఉర్దూ), 7-30 రేడియో నాటక సప్తాహము రాగరాణి, రంగస్థల నాటిక, 8-00 రేడియోన్యూస్ రీల్, 8-40 విరామసంగీతము, 8-45 నేటి ప్రసంగము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము మైసూర్. వి. దొరస్వామి అయ్యంగార్: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

40.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 వయొలిన్ నిలయవిద్యాంసుడు 2-20 హైదరాబాదు ఎ వలె, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైద్రాబాదు ఎ వలె, 9-00 అం-వా, 9-15 నాటిక (విజయవాడనుండి రిలే), 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం ప్రసార విశేషాలు, 6-40 భక్తి రంజని, 7-00 తె.వా, 7-15 నందుల శ్రీరామమూర్తి 7-45 సంగీతశిక్షణ 8-00 అం వా, 8-15 హిం.వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము. (హైదరాబాదు నుండి రిలే) 1-00 "వనితావాణి" 1-30 నందుల శ్రీ రామమూర్తి, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు, 3-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7 30 రాగ రాగిణి రంగస్థలనాటిక (అపహృతుల సమక్షంలో) సమర్పణ: రసన సమాఖ్య విజయవాడ, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 లలిత సంగీతం. 9-00 అం.వా. 9-15 "గణపతి జననం" సీరియల్ నాటిక (4-వభాగం) రేడియో అనుసరణ. ఎన్. సుబ్బారావు, 9-30 అఖిల భారత సంగీతకార్యక్రమము మైసూర్ వి. దొరస్వామి అయ్యంగార్: వీణ (ఢిల్లీనుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

జేబుదొంగ పాలబడ్డ రిటైర్డు పోలీసు సూపరింటెండెంట్

హైద్రాబాద్, మార్చి 9

మొన్న ఒక జేబుదొంగ తన హస్తలాఘవ కార్యక్రమాన్ని అనుకోకుండా ఒక రిటైర్డు పోలీసు సూపరింటెండెంట్ మీద ప్రయోగించి చివరకు పట్టుబడ్డాడు. రిటైర్డు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఓబుల్ రెడ్డి సుల్తాన్ బజారు స్టాపింగులో బస్ కొరకు యెదురు చూస్తుండే సమయములో జేబుదొంగ తన వృత్తి ప్రారంభించి ఆయన జేబులో చెయ్యి పెట్టి 11 రూపాయలున్న పర్సు దేజికించుకొన్నాడు. మరుక్షణంలోనే పలాయనం చిత్తగించేముందు పట్టుపడ్డాడు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీదశరథ రెడ్డి యీ విషయముపై దర్యాప్తు ప్రారంభించారు.

పంత్ అస్తమయానికి కార్పొరేషన్ సంతాపం

హైద్రాబాద్, మార్చి 9

కేంద్ర హోంమంత్రి పండిత జి. బి. పంత్ మృతికి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీవేద ప్రకాశ్ దుసాజ్ పౌరులు, కార్పొరేటర్లతరపున, సంతాపం తెలుపుతూ ఒక ప్రకటనచేశారు. పండిత్‌జీ మృతివల్ల దేశానికి తీరనిలోటు వాటిల్లిందని అది తీగ్రరానిదని మేయర్ తమప్రకటనలో పేర్కొన్నారు. కార్పొరేషన్ స్థాయీ సంఘం వర్కుస్ స్పెషల్ కమిటీ సభ్యులు కేంద్ర హోంమంత్రి మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానాలు చేసిన తర్వాత మిగతా కార్యక్రమాలను నిలుపుదలచేస్తూ సమావేశాలు వాయిదావేశారు. పండిత గోవింద వల్లభపంత్ మృతికి, స్థానిక నేతాజీ సహకార నేతమిల్లులోనున్న సంతాపసభ జరిపి సానుభూతి తీర్మానంచేయటం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ యువజనకాంగ్రెసు సంఘం శ్రీగోవిందవల్లభపంత్ మృతికి విచారంప్రకటిస్తూ ఒక సానుభూతి తీర్మానంచేసింది

నిన్న జరుగవలసిన హైద్రాబాదు పిల్లలసహాయసంస్థసమావేశాన్ని కేంద్ర హోంమంత్రిమృతికి విచారసూచకంగా సభ్యులు వాయిదావేయుటకు సానుభూతి తీర్మానంచేశారు. సమావేశానికి డి.డి. ఇటాలియా అధ్యక్షతవహించారు. తీర్మానంచేసినతర్వాతసభ్యులు సమావేశంలో 2నిమిషాలు మౌనాన్ని పాటించారు.

గాంధీ మెమోరియల్ బహుళార్థ సాధకోన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కేంద్రహోంమంత్రి మృతికి విచారం ప్రకటిస్తూసానుభూతి తీర్మానంచేశారు.

భారతీయ దళితజాతి లీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం.వి కృష్ణ ఎం పి. పండిత గోవిందవల్లభపంత్ మృతికి విచారంతెలుపుతూ ఒక సంతాప ప్రకటన చేశారు.

శ్రీ పంత్ పరిపాలనాదక్షుడు, నవభారత నిర్మాతలలో ఒకరేకాక దళితజాతులకు చెందినవారిపై సానుభూతి ప్రకటించేవ్యక్తియని ప్రకటనలో శ్రీ యం.వి. కృష్ణ పేర్కొన్నారు.

విద్యానగర్ లోని శ్రీనిలయంలో మిత్రమండలిసభ్యులు; హోంమంత్రి శ్రీ గోవిందవల్లభపంత్ నిర్యాణపందర్భమున, శ్రీ ఎం నరసింహాచారిఅధ్యక్షతన, సంతాపసభజరిపినారు. కార్యదర్శి శ్రీ కె.ఎం.వి. ప్రసాదరావు, శ్రీ పంత్ జీవితసంగ్రహాన్ని సూక్ష్మంగా వివరించారు. సభ్యులలో శ్రీయుతులు జి.ఎస్. శాస్త్రి, శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు, సుందర్, అనంతరామారావు, రామమోహన్‌రావు వల్లభపంత్ దేశభక్తిని, త్యాగనిరతిని గూర్చి ప్రశంసించినారు. సభ్యులందరూ మౌనముగా నిలబడి సంతాపమును తెలియబరిచారు. శ్రీపంత్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

.....

దేశవిభజన: అట్లీ

కలకత్తా, మార్చి 9

దేశవిభజన, పాకిస్తాన్ నిర్మాణా మున్నగు సంఘటనలను భారతదేశానికి బ్రిటిష్ ప్రభుత్వపు తుదిఘాతంగా భావించరాదనిఅలా వ్యాఖ్యానించడం కూడదని మాజీ బ్రిటిష్ ప్రధాని అట్లీ నిన్న యిక్కడ అన్నాడు.

అట్లీ బ్రిటిష్ ప్రధానిగాఉన్నప్పుడే 1947లో భారతదేశంస్వాతంత్ర్యాన్ని పొందింది. గతరాత్రి భారతదేశ పర్యటన ముగించుకొని ఆయన లండన్‌కు ప్రయాణమైవెళ్ళాడు. దేశవిభజన సంఘటనపై ఆయన ఇలాఅన్నాడు:

"దేశవిభజన జరుగకుండా ఐక్య భారతదేశాన్నే నిలుపాలని ఎంతో కష్టపడ్డాం అది సాధ్యపడదని తేలిన మీమ్మట ఏవిషయమైనా భారతప్రజల నిర్ణయానికే వదిలాం."

భారతదేశాన్ని అల్లకల్లోల స్థితిలోనే వదిలివెళ్ళాల్సిందిగా గాంధీజీ సూచించారుకదా అలా ఎందుకుచేయలేదన్న ప్రశ్నకు అట్లీ అలాంటి అల్లకల్లోలస్థితి అంత మంచిగాఉండగలదని తాము భావించలేదన్నాడు.

.....

పంత్ జీవప్రమాణ విగ్రహం

ప్రతిష్ఠాపనకు యు.పి. శాసనసభ కాంగ్రెసు పార్టీ తలంపు

లక్నో, మార్చి 9

ఉత్తర ప్రదేశ్ శాసనసభా కాంగ్రెసు పార్టీసమావేశమైనిన్న స్వర్గీయ పండిత గోవిందవల్లభపంత్ జీవ ప్రమాణ విగ్రహాన్ని కౌన్సిల్ ఛేంబర్ ముందు ప్రతిష్ఠించాలని తలపెట్టింది.

వివిధ ప్రతిపక్ష నాయకులతో సహా ఇందుకై ఒక కమిటీని వేయాలని కూడా నిర్ణయించబడింది. సభానాయకుడు శ్రీచంద్రభానుగుప్త అధ్యక్షత వహించారు.

పంత్ అస్తమయంపట్ల సంతాప తీర్మానం ఆమోదించబడింది.

శాసనమండలిలో బడ్జెట్ చర్చ

హైద్రాబాద్, మార్చి 9

రాష్ట్రంలోని మందుల ఉత్పత్తి పరిశ్రమలను జాతీయంచేయవలసిందని శ్రీ జి. బ్రహ్మయ్య నిన్న శాసన మండలిలో ప్రభుత్వానికివిజ్ఞప్తిచేశారు.

ఆయన నిన్న సాయంత్రం సభలో బడ్జెట్‌పై మాట్లాడుతూ ఆయుర్వేద యునానీ. హోమియోపతి వైద్యాలను ప్రోత్సహించాలని ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిలో పేర్కొన్నారు జిల్లాలలో పనియెక్కువైనదన్న విషయాన్ని శ్రీ బ్రహ్మయ్య ప్రస్తావిస్తూ దీనిని సర్దుబాటుచేసేందుకు జాయింట్ కలెక్టర్లను నియమించేకన్నా వున్న జిల్లాలను చిన్నజిల్లాలుగా విభజించి అమలులోవున్న రివెన్యూడివిజన్‌లను రద్దుచేయవలసిందని సూచించారు.

శాసనమండలిలోబడ్జెట్ పై రెండవ రోజు సాధారణచర్చ జరగటానికి ముందు శ్రీ కె.రఘోత్తమరెడ్డి (కాం) చేసినప్రసంగంలో యీబడ్జెట్ లో కొత్తపన్నులు లేకపోవటం ఆదాయ పరిస్థితి యథాతథంగా వుంచటం గమనార్హమన్నారు. రాష్ట్రవ్యవహారాల నిర్వహణకు దక్షతసామర్థ్యం యినుమడింపచేయవలసిన అవసరమున్నదని పేర్కొంటూ ప్రస్తుతం ప్రభుత్వ వ్యవహారాలను చూస్తున్న ఉద్యోగులకు గ్రామాలనుంచి డిప్యూటీకార్యదర్శి స్థాయిలవరకు విధులనిర్వహణలో తర్ఫీదు యిచ్చే పథకంలేదని ఆయన పేర్కొన్నారు.

అన్నిజిల్లాలలోను ఒకేమాదిరి అభివృద్ధి జరిగేందుకు కృషిచేయాలని, పర్యవేక్షణ ఋణపథకం అమలుపర్చాలని, రైతులకు సరియైన పర్యవేక్షణ లేకుండా ఋణాలుఇస్తే లాభంఉండదని శ్రీ రఘోత్తంరెడ్డి సలహా యిచ్చారు. పంచాయితీసమితులు జిల్లాపరిషత్తులపై వాస్తవ పర్యవేక్షణ పథకాన్ని అమలుచేయాలని చెప్పారు. ఈరెంటికి ప్రాథమిక ఉన్నత విద్యా సంస్థలపై అజమాయిషీచేసే అధికారం సంక్రమించిందనీ అపద్ధుకై రు.5కోట్లు యీసంస్థలకు ఇవ్వడం జరిగిందనీ వివరిస్తూ ఉర్దూ అభివృద్ధికికూడ సొమ్ము కేటాయించాలని ప్రో॥ షేర్వాణీ ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీఎస్.గోవిందరాజులునాయుడు, రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల అనుబంధ కళాశాలలలో యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ సిఫార్సులలోని జీతాలస్కేళ్ళు అమలు జరుగునట్లు ప్రభుత్వం ప్రయత్నించాలని కోరారు.

తెలంగాణాలో మద్యనిషేధం అమలుచేయాలని శ్రీ సి హనుమంతరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కొత్త ప్రాజెక్టులకు కృషిచేసేముందు లాభనష్టాలన్న భావంతో యిదివరకు పని ప్రారంభించినవాటిని పూర్తిచేయటం అవసరమని చెబుతూ మైనర్ యిరిగేషన్ పనులకు ప్రభుత్వం యెక్కువ ప్రాముఖ్యమివ్వాలనియనఅన్నారు

శ్రీమతి భారతీదేవిరంగా (స్వ) ప్రణాళికల అమలువల్ల ప్రజలకేలాంటి లాభాలుకలగటం లేదన్నారు. ప్రజలు అధికపన్నులభారంతో బాధపడటం జరుగుతోందన్నారు. శ్రీ సదాశివన్ (కమ్యూ) తుంగభద్ర హైలెవెల్ కెనాల్ పథకానికి ప్రభుత్వంచేసిన కేటాయింపుపూర్తిస్థాయి అది మూడవ ప్రణాళికకాలంనాటికికూడా పూర్తి అయ్యేసూచనలుకనపడటంలేదన్నారు బడ్జెట్‌పై చర్చ మరునటిరోజుకు వాయిదాపడింది.

.....

ప్రపంచ వాణిజ్య ప్రదర్శన

చిహ్నంగా స్టెయిన్‌లెస్ స్టీల్ గోళము

న్యూయార్క్, మార్చి 9

1964-65 లో న్యూయార్కులో జరిగే ప్రపంచ వాణిజ్య ప్రదర్శన చిహ్నంగా ఒక భారీ భూగోళాన్ని నిర్మిస్తారు. యూనిస్ఫియర్ అనే ఆ గోళం మానవుని లక్ష్య సిద్ధిని కూడా సూచిస్తుంది. అమెరికా స్టీల్ కార్పొరేషన్ ఆ స్టెయిన్‌లెస్ స్టీల్ గోళాన్ని తయారుచేసి ప్రదర్శనకు బహూకరిస్తుంది. ఆ ప్రదర్శన స్థలంలో ఆగోళం శాశ్వతంగా ఉండిపోగలదని ప్రదర్శన ప్రెసిడెంటు రాబర్టుమోజెస్ అన్నారు. 23 న్నర డిగ్రీల కోణంలో వారగా నెలకొల్పబడే ఆగోళం 120 అడుగుల వ్యాసం గలిగి మొత్తం 135 అడుగుల ఎత్తు ఉంటుంది. ఒక మడుగులో ఉంచబడే ఆగోళం చుట్టూ ఫౌంటెన్లు, విగ్రహాలు ఉంటవి. విస్తృత విశ్వంలో సంకుచిత లోకంలో మానవుడు సాధించిన ఘన లక్ష్యాలను అది సూచిస్తుంది సమస్తప్రజలకు పరస్పరం అవగాహన అవసరాన్ని అది తెలియజేస్తుంది అన్నారు శ్రీమోజెస్.

ఒరిస్సాలో రాష్ట్రపతి పాలన

లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 9

ఒరిస్సాలో రాష్ట్రపతి పాలనకు చెందిన ఉత్తర్వును నేడు లోకసభ ఆమోదించింది.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

కమర్షియల్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, మార్చి 9

క్వింటల్ ధరలు

వానకరాంలు	54-00	56-00
గర్కలు	50-00	52-50
పాలకుర్కులు	55-00	56-50
24 నంబర్లు	64-00	66-50
బంగారుతీగెలు	66-00	69-00
గుజ్జులు	56-00	58-00
గొట్టెలియ్యం	48-00	51-50
కుసుమలియ్యం	58-00	59-50
దొడ్డలియ్యం	52-00	54-05
వెంబరు	55-0	58-00
సాంబల్లు	66-00	69-50
కొత్తసాంబల్లు	60-00	64-00
నూకలు	30-00	48-00
వరంగల్ సాం. పా॥	74-50	75-00
బన్సీ గోధుమలు	57-00	60-00
కుస్మలు	53-00	54-00
కందులు పెద్దవి	39-00	40-00
కందులు చిన్నవి	36 00	37-00
మినుములు	50-00	54-00
సెనగలు	49-00	50-00
తెల్లం కొ॥	35-00	40-00
పసుపు కొ॥	52-00	54-50
ఉ కొన్నులు	38-00	41-00
కొన్నులు	32-50	33-50
మిరపకాయలు	80-00	140-00
పసుపు	88-00	91-00
ఉల్లిగడ్డ కొ॥	14-00	17-00
చింతపండు కొ॥	55-00	60-00
నల్ల పులువలు	80-00	81-50
తెల్లనువ్వులు	130-00	142-00
నద్దలు	41-00	42-00
పెద్ద కందిపప్పు	55-00	56-00
చిన్న కందిపప్పు	50-00	51-00
సెనగపప్పు	61-00	62-00
పెసరపప్పు	73-00	75-00
మినుపపప్పు	70-00	71-00
ఆముదాలు	62-00	63-10
అంకపిండి	46-00	47-00
ఇలాతిదాన చి॥ 1కి	83-00	85-50
యెర్రనువ్వులు	115-00	124-00
యెర్ర బొబ్బర్లు	51-00	52-50
అల్లం	50-00	55-00
యెల్లిగడ్డ	30-00	50-00
పట్కునూనె	218-70	
ధనియాలు	85-00	96-00

ఖండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు.

ఫోన్ నెం. 4890.

హైద్రాబాద్ మార్చి 9

బంగారం	148 25
ఆశోక్ చిపులు	148-50
సవరన్	94-0
వెండి 1 తు.	244-00
చిల్లర	2-47

1960లో 2400కోట్ల మేరకు భీమావ్యాపారం

కార్పొరేషన్ అధ్యక్షుని వివరణ

బొంబాయి, మార్చి 9

జీవిత భీమాసంస్థ గత సంవత్సరములో మరో రూ. 49.99 కోట్లు కొత్తగా వ్యాపారం చేసిందని కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ పి. వి. గోపాలకృష్ణన్ నిన్న యిక్కడ వెల్లడించారు.

కార్పొరేషన్ 1959లోరు.429.17 కోట్లు వ్యాపారం చేసిందని దానిమీద యీ సంవత్సరం జరిపిన వ్యాపారములో 15 4 శాతం అభివృద్ధి కనిపించిందనీ ఆయన విలేఖరులకు తెలియచేశారు

ప్రస్తుతం అమలులోవున్నయిన్సూరెన్సు పాలసీలనుబట్టి 1960లో మొత్తం కూడిన వ్యాపారం రు.2400 కోట్లు,1955లో రు. 1200 కోట్లు అని అంచనా వేయబడిందని కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ గోపాల కృష్ణన్ వ్యక్తం చేశారు

శాసనమండలిలో ప్రతిపాదన వాకౌట్

హైద్రాబాదు, మార్చి 9

1961-62 రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలు ముందుగానే వెల్లడి అవడాన్ని ప్రత్యేకలేఖ కమిటీకి నివేదించాలన్న ప్రతిపాదనను రాష్ట్ర శాసన మండలి వైర్‌మెన్ నిరాకరిస్తూ రూలింగ్ ఇచ్చినందున ఆ తీర్మానను తెలుపుతూ ఏపార్టీకి చెందని సభ్యులతో సహా ప్రతిపక్షాల వారంతా నేడు వాకౌట్ చేశారు.

నలుగురు సభ్యులు మద్రాస్ నుండి వెలువడే పత్రిక ఒకటి బడ్జెట్ ప్రసంగాన్ని ముందుగనే ప్రకటించడం సభా హక్కులకు భంగకరమని తీర్మానాన్ని ప్రతిపాదించదలవగా వైర్‌మన్ రూలింగ్ ఇచ్చారు.

లాంబ్రెట్టా!



కవర్స్‌గేర్‌తో "F L I" 175 సి.సి-3- స్పీడ్ ఛానిస్
గరిష్ఠ పవర్: 7 B H P: 4,750 R. P. M.
గరిష్ఠ స్పీడ్: గంటకు 62 కిలోమీటర్లు (గంటకు 36 మైళ్ళు)
ఫ్యూయెల్ కన్‌సంప్షన్: 28.5 కిలోమీటర్లు P L T. (గ్యాలన్‌కు 60 మైళ్లు) టాంక్ శక్తి: 11 5 L T. (2½ గ్యాలన్లు)

ఆటో రిక్షాలు మరియు రవాణాకు

పనికి వచ్చు చిన్న కార్గోలకు బాగా తగియున్నది.
రు. 400-00 చెల్లించి ఆర్డర్లు రిజిష్టర్ చేయించుకోవలెను.
6 నుండి 9 మాసములలోపున (సుమారుగా) డెలివరీ వుండును.

ఇండియన్ కమ్షియల్ కంపెనీ

ప్రయివేట్ లిమిటెడ్.

గిన్‌వాలా బిల్డింగ్ (పూర్వము బాంబే సైకిల్ & మోటార్ ఏజన్సీ లిమిటెడ్ ఉన్న ప్రదేశము) మహాత్మాగాంధి రోడ్ సికింద్రాబాద్.
వర్క్‌షాప్ ఫోన్: 74774. బ్రాంచి మేనేజర్: 78774.
(Saba)

తప్పిపోయినాడు



గుజ్జరాజ వీరయ్య వయస్సు 22 వైశ్యుడు నిడికొండ గ్రామం (జనగామ తాలూకా) వరంగల్ జిల్లా. 20 డిసెంబర్ 1960 నుండి కనబడుటలేదు. యెవరికైనా అగుపడిన యెడల క్రింద చిరునామాకు తెలుప కోరెదము. లేదా తోలుకొని మా గ్రామముకు వచ్చినచో రు. 50-00 బహుమతి ఇవ్వగలము ప్రయాణము ఖర్చులు కూడా ఇవ్వగలము.

చి॥ రాజయ్యకు వ్రాయునది.

నీ గురించి నీ తల్లి, తండ్రి, భార్య, బిడ్డ, కుమారుడు చాలా దుఃఖపడుచున్నారు. నీవెచ్చట నున్నను యేమీ భయపడక వెంటనే ఇంటికి రావలసినది. నీ కేలాటి భయమూలేదు.

ఇట్లు నీ తండ్రిగారు
గుజ్జ నర్సయ్య.

(A. A.)

ఉగాది పండుగకు ప్రత్యేక దుస్తులు

పురుషులకు, పిల్లలకు తగిన సైజులలో అందమైన అత్యధునాతన దుస్తులు.

అనేకరకముల డిజైనులలో అందమైన కోహినూర్ షర్ట్సు

సరసమైన ధరలు:

కోహినూర్ డ్రెసెస్

బడీచావిడి, సుల్తాన్‌బజార్, హైద్రాబాదు (ఆం.ప్ర.)

A. A.)

11 వ సంయుక్త వారము!

ప్రభాత్స్:

ఏక్ ఫూల్ - చార్ కాంటే

సంగీతం: శంకర్ జైకిషన్.

సునిల్ దత్, వహీదారెహమాన్, జానీవాకర్, డేవిడ్, ధుమల్,

లిబర్టి బషీర్‌బాగ్ ప్రకాష్ మంగల్ హాట్

ఆటలు: 3-30, 6-30 9-30.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

(Nima)

కాశ్మీర్ షాల్

రు. 2-50లకు మాత్రమే.

ఈ నూతన పథకం మరియు సంస్థను ప్రచారముచేయుటకు గాను కాశ్మీర్ షాల్స్ 96"x54" సైజు రు. 2-50లకు అమ్ముబడుచున్నవి, పోస్టేజి అవసము.

నోటు:- మీ అడ్రసును ఇంగ్లీషు పెద్ద అక్షరములలో వ్రాయండి:

Kashmiri ShawlHouse,
(G. P.)
Azadpura, DELHI.

4 వ సంయుక్త వారం

పి. ఎస్. వి. పిక్చర్స్:

విప్లవ వీరుడు

(తెలుగు)

తా: అంజలిదేవి, జెమినీగణేశన్, కమలాలక్ష్మణ్, వీరప్ప, ఎమ్. ఎన్. రాజం.

సాగర్-హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ వరంగల్

—ఈస్టు ఇండియా విడుదల.

(Trupix).

16 వ సంయుక్త వారం

ఎస్. ఎ. టి. వారి

సీతారామ కళ్యాణమ్

(తెలుగు)

కమల్ సెలెక్టు

హైద్రాబాద్. బొల్లారం.

ఆటలు: 2-00, 5-45, 9-30 గం॥

8 వ వారం!

విజయ-హన్మకొండ.

4 వ వారం:

అశోక్-నిజామాబాద్

—ఈస్టుఇండియా విడుదల.

(Trupix)

హైదరాబాద్ పిలుపు

మీ బాధల నివారణ కొఱకు

శరీరాన్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతిని సంప్రదించండి:

గుండెఱుపు, నరముల బలహీనత, అతీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగుదీర్ఘవ్యాధుల నిర్మూలనకు.

హైద్రాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-0 గం॥) శాన్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5591)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రతివారు పొగడుచున్న చిత్రం

శ్రీ రామ మోహన్ ప్రొడక్షన్స్:

పచ్చని సంసారం

(నృత్యములు రంగులలో కలవు) (తెలుగు)

తారలు: అంజలీదేవి, జెమినీగణేశన్, కమలాలక్ష్మణ్, బి. సరోజాదేవి, నాగయ్య.

ప్రభాత్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-0, 9-30.

—డిస్ట్రిబ్యూటర్స్: అన్నపూర్ణా పిక్చర్స్, సికింద్రాబాద్.

(Trupix)

నేడే 2-30 నుండి గొప్ప విడుదల

సీతా ప్రొడక్షన్స్

మంత్రవాది

(తెలుగు)

కర్తృత్వం:- సుబ్రహ్మణ్యం.

అలంకార్- సికింద్రాబాదు

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

(TRUPIX) —విజయ విడుదల.

4 వ సంయుక్త వారం

ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించు హాస్యరస చిత్రము.



తా: కృష్ణకుమారి, సి.ఎస్.ఆర్, సూర్యకాంతం, నాగభూషణం, మాలిని.

రాహత్ ముషీరాబాద్ చిత్రా సికింద్రాబాద్ లక్ష్మి వరంగల్

ఆటలు: 2-00, 6-00, మరియు 9-30.

(Trupix) సుందర్ పిక్చర్స్ విడుదల.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు మార్చి 9

ప్రారంభం	88-20
ముగింపు	88-[illegible]

3 వ వారము

నగరములో ఉత్తమచిత్రము.

The World's Most Honored Show

52 Best Picture Awards and World-Wide Honors



ప్రతిరోజు ఆటలు: 6-15, 9-30 గం॥ ఆదివారము, సెలవు రోజులలో సా॥ 2-45 గం. మ్యాటినీలు.

ప్లాజా - సికింద్రాబాద్. (Screen)

మూడో ప్రణాళికలో రాష్ట్ర వ్యవసాయాభివృద్ధి

15.17 కోట్లు వ్యయం చేయబడుతుందని వ్యవసాయశాఖ డైరెక్టర్ వెల్లడి

(మా. వి.)

కర్నూలు, మార్చి 9

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాభివృద్ధికి తృతీయ పంచవర్ష ప్రణాళికలో రు. 15.17 కోట్లు వ్యయంచేయబడుతున్నదనినిన్న కర్నూలు లోవ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ డి. విశ్వనాథ రెడ్డి మా విలేఖరితో తెల్పారు.

కర్నూలు, కోడుమూరు పంచాయతీ సమితీలు జిల్లా పరిషత్తు కలసి మామిడాలపాడు, నిడుజూరు, గోపాల సింగవరము, కొత్తకోట గ్రామాలలోని 500 ఎకరముల రెండవశారు వరిపైరుకు వేరుసెనగ తెల్ల వెన్నును కలుగజేయు పురుగుల నివారణ నిమిత్తమై బొంబాయి కాంటెక్ట్ ప్రైవేటు కంపెనీ నుండి మద్రాసు బర్మాషెల్ కంపెనీ ఆధ్వర్యాన విమానము వచ్చి వరిపైరుకు మందు చల్లినది. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారి కర్నూలు జిల్లా పరిషత్తు ఆధ్వర్యాన కర్నూలు శాలూరాలో విమానంతో మందు చల్లించడము జరిగింది. వ్యవసాయ శాఖవారు సగం మందు ఖర్చు భరిస్తున్నారు.

విమాన చార్జీ ఒక ఎకరానికి రు. 8లు, మందు "ఎంట్రిక్సు" కుగాను ఎకరానికి రు. 5/-లు అనగా మందు ఖర్చులో సగం జిల్లా పరిషత్తు పంచాయతీ సమితి భరిస్తుంది. మొత్తము ఎకరానికి రు. 18/-లు ఖర్చు అగును. విమానము పైరుకు దాదాపు మూడు అడుగల ఎత్తులో పోతుంది.

తర్వాత డైరెక్టర్ శ్రీ విశ్వనాథ రెడ్డి మా ప్రతినిధితో మాట్లాడుతూ ఇలా అన్నారు.

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముకూడా విమానాలతో మందు చల్లించు విధానమును ప్రవేశపెట్టుటకు ఆలోచనలో నున్నది. ప్రస్తుతమున్న అరు ప్రాంతీయ పరిశోధన కేంద్రాలను ఎనిమిది చేయాలని తలపోస్తున్నాం. రాష్ట్రములో వ్యవసాయాభివృద్ధితో పాటు వాణిజ్య పంటలను కూడా అభివృద్ధి చేస్తున్నాము.

తర్వాత ఇదే విమానము ఈనెల 15న కృష్ణాజిల్లాలోని గుడివాడలోను గుంటూరు జిల్లాలోని బాపట్ల ప్రాంతాలలోను మందులు చల్లగలదని కూడా ఆయన తెల్పారు.

ఆటుపిమ్మట జిల్లా పరిషత్తుకార్యాలయంలోని బ్రాంచ్ తోటలను డైరెక్టరు స్వయంగా పరిశీలించారు.

రిజర్వుడు నియోజక వర్గాలు

1957లో నిర్ణయమైన ద్విసభ్య నియోజక వర్గాలలోని శాలూరాలలో ఎక్కువ మంది హరిజనులున్న శాలూరానే రిజర్వుడు నియోజక వర్గంగా నిర్ణయిస్తారని అతివిశ్వసనీయముగా తెలుస్తున్నది. 1951 జనాభా లెక్కల ప్రకారమే నిర్ణయించబడును. కర్నూలు జిల్లాలోని కోడుమూరు, ఆళ్ళగడ్డ నియోజక వర్గాలను రిజర్వుడు నియోజకవర్గాలుగా నిర్ణయిస్తారని రూఢిగా తెలుస్తున్నది."

జిల్లా జనాభా

కర్నూలు జిల్లా జనాభా 19 లక్షల ఎనిమిది వేలున్నట్లు అనధికార వార్త ద్వారా తెలిసింది.

నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికలు

పట్టణ కాంగ్రెసు అభ్యర్థన

నిజామాబాదు, మార్చి 9

నిజామాబాదు పట్టణ కాంగ్రెసు సంఘ కార్యవర్గం నిన్న శ్రీ రామేశ్ చంద్ర అధ్యక్షతన సమావేశమై స్థానిక మున్సిపల్ ఎన్నికలలో పార్టీ టిక్కెట్లపై కాంగ్రెసు అభ్యర్థులు పోటీ చేయుటకు అనుమతించవలసిందని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీని కోరుతూ తీర్మానంచేసింది.

వచ్చే నెల 20 వ తేదీన నిజామాబాదు మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి.

విజయవాడలో పోలియోవ్యాధినివారణ

అసెంబ్లీలో ఆరోగ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 9

విజయవాడలో పోలియో (బాలపక్షవాతము) వ్యాధిని గురించి దర్యాప్తు జరిపి నివేదించడానికి రాష్ట్ర ప్రభుత్వము ప్రజారోగ్యశాఖ డైరెక్టరును పంపిందని నేడు అసెంబ్లీలో ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ జి. ఎల్లమందారెడ్డి ప్రతిపాదనకు జవాబిస్తూ సమాచారం తెలిపారు.

విజయవాడలో పోలియోవ్యాధి ఆందోళన కలిగిస్తున్నట్లు శ్రీ రెడ్డి అన్నారు.

విజయవాడకు పోలియో నిరోధక వాక్సిన్ పంపడానికి ఏర్పాట్లు జరిగాయని కూడా శ్రీ పి. వి. జి. రాజు తెల్పారు.

ఆహారధాన్యాల రవాణాకు రైల్వేవాగన్ల కొరత

లోకసభలో ఆహార ఉపమంత్రి వెల్లడి

కొత్తఢిల్లీ, మార్చి 9

కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ ఆహారధాన్యాల రవాణా విషయంలో రైల్వే వాగనుల కొరత సమస్యను ఎదుర్కొనవలసి వస్తున్నదని నేడు లోకసభలో ఆహార ఉపమంత్రి శ్రీ ధామస్ వెల్లడించారు.

బొగ్గులాంటి అత్యవసర వస్తువుల రవాణావిషయంలోఆహారమంత్రిత్వంతనకు కేటాయించిన వాగనులను యిచ్చేస్థితిలో లేదని దేశంలో ఆహారం సమృద్ధిగా పండి గోదాములలో నిల్వలు బాగావున్నప్పటికి వాగనులు కావలసినన్ని లేనందువల్ల రవాణా విషయంలో యేర్పడిన కొరతకారణముగా కృత్రిమ కరువు కొన్ని తావులందు యేర్పడుటకు అవకాశమేర్పడిందని శ్రీ ఎ. ఎం. ధామస్ శ్రీ హెచ్. సి. మాధుర్‌కు యిచ్చిన జవాబులో పేర్కొన్నారు.

ఆహార ధాన్యాలను గోదాములకు తరలించడానికయి యెన్నివాగనులు ఉపయోగించబడుతున్నాయని వాటి ద్వారా యితరత్రా యేర్పడిన కొరతను తీర్చడానికి వీలుపడుతుందా అని శ్రీ మధుర్ ప్రశ్నించగా ఉపమంత్రి సమాధానమిస్తూ తమశాఖయే వాగనులను యిచ్చే స్థితిలో లేదని కొద్ది వాగనులను మాత్రమే యీ శాఖకు సరఫరా అవుతున్నాయని చెబుతూ వాస్తవానికి తమకు అన్నివిధాలా వాగనుల సరఫరాలో కొరతవున్నట్లు కనపడుతున్నదని అడనవు రైల్వే వాగనులకుఅందజేయవలసిందని రైల్వే మంత్రిత్వశాఖను కోరినట్లు వ్యక్తముచేశారు. వాగనులు సరఫరా సరిగా లేనందువల్ల బొగ్గురవాణాలో ఏర్పడిన యిబ్బంది వెల్లడైన తర్వాత రైల్వేశాఖ యెక్కువ వాగనులను సరఫరాచేయగలదనే నమ్మకం ఆహార మంత్రిత్వశాఖకు ఉన్నదా అని శ్రీ గో. రే. తమప్రశ్నలో అడిగారు.

రైల్వేశాఖ పడుతున్న యిబ్బందులనుగురించి తమశాఖకు తెలుసునని యీ సమస్యను పరిష్కరించేందుకు రైల్వేశాఖ నిర్ణయం తీసుకోవలసి ఉందని ముందు ఆహారవస్తువుల రవాణాకు ప్రాధాన్యత వారివ్వాలని ఆయన అన్నారు.

దేశంలోనే తృప్తికరంగా వాగనులను తయారుచేసే విషయంతోపాటు, కొన్ని తావులందు ఆహార ధాన్యాల పరిస్థితి సమృద్ధిగా వుంచేందుకు రిజర్వు నిల్వలు యేర్పాటుచేయడానికి వీలు లేకపోవటం రైల్వేవాగనుల కొరత కారణమని ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ధామస్ జవాబు చెప్పారు. ఆసమయంలో ఆహారశాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ జోక్యంకల్పించుకొని దేశంలో రవాణా వ్యవహారాలను పరిశీలించేందుకు నియమించబడ్డ హైలెవల్ కమిటీలో తానుకూడా వున్నట్లు తెలియచేశారు.

బీహార్‌లో ఆహారవస్తువుల ధరలు పెరగటానికి కారణమేమని శ్రీ డి. ఎన్. తివారి ప్రశ్నించగా శ్రీ పాటిల్ యిచ్చిన జవాబులో దేశమందు ఆహారం సమృద్ధిగావున్నప్పటికి రవాణావిషయంలో యేర్పడ్డ ఇబ్బందివల్ల బీహార్‌కు ధాన్యం సరఫరా కాకపోవటమే కారణమన్నారు. ఆహార మంత్రిత్వశాఖ డిమాండును యెంత వరకు రైల్వేశాఖ తీర్చగలిగిందని శ్రీ తివారీ అడుగగా దానికి ఉపమంత్రి శ్రీ ధామస్ తమవద్ద చెప్పటానికి వివరాలు అందుబాటులో లేవని బదులు చెప్పారు.

ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఆహారదినుసుల రవాణావిషయంలో యెలాంటి చిక్కు యేర్పడలేదని ఉన్నదల్లా ప్రయివేటుగా జరిగే రవాణావిషయంలోనే యీ యిబ్బంది యేర్పడిందని ఆయన వివరించారు. అమెరికన్ సేనేటర్ బల్‌రు ఇక్కడికే దిగుమతి అయిన ధాన్యం యెక్కువ ధరకు విక్రయించటం జరిగిందని చేసిన ఆరోపణను ప్రభుత్వం ఇంతవరకే ఖండించిందన్నారు.

భారత ప్రభుత్వం రవాణా ఖర్చులు కలుపుకొని మణుగు ఒకటికి రూ. 14 లు చొప్పున గోధుమ సరఫరా చేయటం జరుగుతోందని ఆయన అన్నారు.

ప్రస్తుతానికి విదేశాల నుండి దిగుమతి అయ్యే పి. ఎల్. 480 మీద యెలాంటి కోత విధించ లేదని శ్రీ ఎస్. కె. పాటిల్ బ్రజ్‌రాజ్‌సింగ్‌కు జవాబు చెబుతూ దేశంలో ఆహార పరిస్థితి చక్కబడటానికి ఇంకా నాలుగేండ్లు పడుతుందన్నారు.

మిల్లులలో వస్త్రోత్పత్తి

పెంచరాదని శ్రీ జి. కోటయ్య ప్రకటన

హైదరాబాద్, మార్చి 9

జవుళిమిల్లులలో వస్త్రోత్పత్తి 500 కోట్ల గజములకు మించరాదని ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ జి కోటయ్య యీవిధముగా ప్రకటించుచున్నారు:

"పార్లమెంట్‌లో యిటీవల ఒక సభ్యుడు వేసిన ప్రశ్నకు జవాబు చెప్పుచు కేంద్రపరిశ్రమలశాఖామంత్రి తృతీయప్రణాళికలో 980 కోట్ల గజముల వస్త్రోత్పత్తి చేయవలెనని నిర్ణయించినట్లు చెప్పినారు.

తృతీయప్రణాళికలో మిల్లులకు ఎట్టిపరిస్థితిలోను 500 కోట్ల గజములకంటే ఎక్కువవుత్పత్తి చేయుటకుల అనుమతించరాదు. చేనేతపరిశ్రమ యివ్వటికే మిల్లుపోటికి తట్టుకొనలేక

(మొదటి పేజీ తరువాయి)

యింపబడిందని శ్రీ చంద్రమౌళి అన్నారు

ప్రతి గ్రామానికి పరపతి సంఘం

1960 అంతం వరకు రాష్ట్రంలో 14,198 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలుండినవి. ప్రతి గ్రామము ఒక వ్యవసాయ పరపతి సంఘాన్ని కలిగియుండునట్లుగా యీ సంవత్సరం 8000 సంఘాలు అధికంగా స్థాపించుటకు తలపెట్టబడింది.

దీర్ఘకాల తక్కావి, తదితర ప్రభుత్వ ఋణాలను భూమి తనఖా బ్యాంకులద్వారా చెల్లించుటకు కూడ తలపెట్టబడిందని, యీ ప్రతిపాదన వివరాలు ప్రభుత్వ పరిశీలనలో నున్నవని మంత్రి చెప్పారు.

సహకార గృహ నిర్మాణ పథకం, సహకార డెయిరీ పథకంతో సహా తృతీయ ప్రణాళికలో సహకార అభివృద్ధికి, సహకార పరపతి సంస్థల వాటా ధనానికి రు. 15.69 కోట్లు ప్రత్యేకించబడినవి. ద్వితీయ ప్రణాళికలో యీ మొత్తము రు. 9.4 కోట్లు మాత్రమే ఉండింది.

నిజామాబాదులో మరో పంచదార ఫ్యాక్టరీ

నిజామాబాదులో ఒక నూతన సహకార పంచదారఫ్యాక్టరీని స్థాపించుటకు అనుమతి లభించింది. ఇంతకు ముందే అనుమతింపబడిన 5 ఫ్యాక్టరీలందు 2 త్వరతో ఉత్పత్తి నారంభిస్తాయి. మిగతా మూడు 1961-62 లో పని నారంభించ గలవని మంత్రి శ్రీ కల్లూరి తెలిపారు.

శ్రీ బి. శంకరయ్య (కమ్యూ) చర్చనుప్రారంభిస్తూ సహకార సంఘాలందు సహకారసంఘాల డైరెక్టర్‌చే సభ్యులను నామినేట్ చేయు విధానాన్ని వ్యతిరేకించారు. ఈ విషయం యీ మధ్య హైకోర్టు యిచ్చిన తీర్పును ప్రస్తావించి నామినేట్ చేయు పద్ధతికి స్వస్తి చెప్పాలన్నారు.

చర్చఅంతటితో రేపటికి వాయిదా పడింది.

పోతూవుంది.

దేశీయ అవసరములదృష్ట్యా మిల్లులకు 500 కోట్ల గజములు, పవరుమగ్గములకు 80 కోట్ల గజములుమాత్రమే నిర్ణయించవలెను. లేనియెడల చేనేత పారిశ్రామికులలోనిరుద్యోగముపర్యవసించి సమస్య కాందిశీకుల సమస్యగా పరిణమించేప్రమాదము గలదని ప్రభుత్వమువారు గమనించవలెను."

సెంట్రల్ రైల్వే

ప్రకటన

హైదరాబాద్- న్యూఢిల్లీమధ్య 15/డౌన్ 16/అప్ గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు పార్సియల్ ఏర్ కండిషన్డ్ కోచీని 1961 మార్చి 18 వ తేదీ నుండి జులై 15 వ తేదీ వరకు ప్రయాణీకులు తక్కువగా వున్నందున ఈ సర్వీసును ప్రవేశపెట్టబడుటలేదు.

12-3-61 ఆదివారం రాత్రి 9-30 గం. లకు

ఆంధ్ర యువతీ మండలి హాలులో బర్కత్‌పురా కళాకేంద్రం సహాయార్థం.

శ్రీ నవ్యకళా నాట్యమండలి (హైదరాబాద్) వారు సమర్పించు

అహల్య (పౌరాణిక నాటకం)

రచన:- శ్రీ కందికొండ సత్యనారాయణ.

నటీనటులు:- శ్రీమతి రాజ్యశ్రీ, శ్రీమతి విజయ, శ్రీ వి. హరి ఎం. ఏ; ఎన్. రామచంద్రరావు బి. ఎ. ఎల్. ఎల్ బి, ఎల్. సుబ్బారావు, బి. ఎ. ఎల్. ఎల్. బి; సత్యనారాయణ, ఎ. పురుషోత్తమరావు, ఆచార్య కొమాండూరి, కె. సుబ్రహ్మణ్యం.

రేట్లు:- రూ. 10, 5, 2, 1.

సహకార శాఖామాత్యులు శ్రీ కె. చంద్రమౌళి ఆధ్వర్యాన

కళాభిమానుల సంఘం సమర్పించే

కుమారి సౌదామిని

(భరత నాట్యం)

శాస్త్రీయ రీతులలో భరత నాట్య ప్రదర్శనం

రాంకోట్‌లోని సరోజినీదేవి హాలులో

18-3-1961 శనివారం రాత్రి 8-30 లకు

అధ్యక్షులు:- ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య.

ప్రారంభకులు:- ఆర్థిక మంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి.

నర్తకి పరిచయం:- పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు.

విదేశీ సంస్కృతి సంస్థ పంపిన ఆహ్వానంపై ఇంగ్లాండ్, అమెరికా దేశాలలో వర్యటించనున్న కళాకారుల బృందమును పంపటానికి లలిత కళా విహార్ కృషిచేస్తున్నది. ఈ కృషిని దోహదం చేయుటకు ప్రదర్శనం యేర్పాటు చేయబడింది.

పోషకుల టిక్కెట్లు:- రూ. 100/- 50/- 20/- 10/- లు.

క్రింది తావులందు అడ్వాన్సుగా టిక్కెట్లు దొరుకుతాయి.

1. ప్రదేశ్ కాంగ్రెస్ ఆఫీస్ గాంధీభవన్ హైదరాబాద్
2. సరోజినీదేవి హాల్ ,,
3. శాన్‌మహల్ హోటల్ సికింద్రాబాద్ ,,
4. నియోమైసూర్ కేఫ్, స్టేషన్‌రోడ్ ,,
5. హోటల్ బృందావన్ ,, ,,
6. రాయల్ హోటల్ ,,
7. సైదియా హోటల్ ,,
8. వసంత్ విహార్ ,,
9. మదీనా హోటల్ (సాలార్‌జంగ్ మ్యూజియం ఎదురుగా) ,,
10. మోడరన్ కేఫ్ రాష్ట్రపతి రోడ్డు సికింద్రాబాద్
11. లక్ష్మీభవన్ ,, ,,
12. అల్ఫాహోటల్ స్టేషన్ ,,
13. ఒలింపియా హోటల్ హైదరాబాద్
14. ఎంబసీ కేఫ్ బషీర్‌బాగ్ ,,
15. న్యూ గ్రాండ్ హోటల్ ఆఫ్ జల్‌గంజ్ ,,
16. హామీదియా కన్‌ఫెక్షనరీ మోజంజాహి మార్కెట్ ,,

ప్రముఖ జాతీయ నాయకుడు పండిత గోవింద వల్లభపంత్ మరణించినందున 12వ తేదీనుంచి 18వ తేదీకి ప్రదర్శనం మార్పు చేయబడింది.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సెక్రెటరీ కార్యాలయం

తేదీ 9 మార్చి 1961

1955 హెచ్. ఎమ్. సి. చట్టం సెక్షన్ 88 సబ్‌సెక్షన్ (హెచ్) ను అనుసరించి కార్పొరేషన్ యొక్క జనరల్ బాడీ అత్యవసర సమావేశము 1961 మార్చి 14 వ తేదీ మంగళవారం పగలు 4 గంటలకు చార్మినార్ పక్కనున్న మున్సిపల్ కార్పొరేషన్ హాలులో జరుగుతుంది. దీనిలో ప్రముఖ జాతీయ నాయకులు పండిత్ గోవిందవల్లభపంత్ మృతికి సంతాపం ప్రకటించబడగలదు.

విడుదలకై ఎదురు చూడండి!

పా ఫిల్మ్స్

వీరాధివీరుడు

(తెలుగు)

తా: సావిత్రి, శివాజీ గణేశన్, పండరీబాయ్ తదితరులు.

ప్రభాత్ హైదరాబాద్. & చిత్రా సికింద్రాబాద్

వాణి ఫిల్మ్స్ విడుదల.

పంచాయతీ సమితి కార్యాలయము, సూర్యాపేట.

టెండరు నోటీసు

19-3-61 సాయంత్రం 3 గంటలవరకు సూర్యాపేటసమితి కార్యాలయములో సూర్యాపేట సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే ఈ క్రింద కనబరచిన, చేకు కర్రతో చేయబడిన ఫర్నీచర్ సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అదేరోజున సాయంత్రం 4 గంటలకు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే టెండర్లు తెరువబడును.

క్రమ సం.	ఫర్నీచరు పేరు	కావలసిన సంఖ్య	ఎస్టిమేటు మొత్తం రు.	ధరావతు సొమ్ము 10% చొప్పున	సప్లయి చేయవలసిన తుది తేదీ	ఫర్నీచర్ డైమెన్షన్‌లు అడుగులలో పొడవు	వెడల్పు	ఎత్తు	ఇతర వివరములు
1	2	3	4	5	6	7	8	9	10
1	టేబుళ్లు	80	2800/-	280/-	29-3-61	3	2	2½	సింగిల్ డ్రాయర్ గొళ్లెం
2	బెంచీలు బ్యాక్ లేనివి	450	9000/-	900/	,,	6	11 అం	1½	4 కాళ్లు 2"×3"×1½ అడుగుతిరుబడ్డ
3	నల్లబల్లలు	25	700/-	70/-	,,	4	3	1 అం మందం	—
4	నల్లబల్ల స్టాండులు	90	1350/-	135/-	,,	—	3-1½	5½	పట్టెల మందం 1 అం. వెడల్పు 3 అం.
5	అల్మారీలు	10	1500/-	150/-	,,	6	3	1½ మందం	లోపల 4 పెల్పులు గొళ్లెము
6	కుర్చీలు చేతులతో	80	400/-	40/-	,,	1½	1½	1½ సీటు 3 బ్యాక్	సీటు చక్క 1"
	మొత్తము	685	15,750	1575/-	—	—	—	—	

షరా: (1) అన్నిటి చక్కల మందం కాళ్లు జవ్వల మందం వెడల్పులు మామూలు.

(2) పైకనబరచిన ధరావతు సొమ్మును స్టేట్ బ్యాంకులో సూర్యాపేట సమితి నిధికి జమకట్టి నదర్ చాలాన్‌ను టెండరుతోపాటు జతపరచి పంపవలెను.

(3) నదర్ ఫర్నీచర్ సమితి కార్యాలయములో డెలివరీ చేయవలెను. సమితికి చేర్చుఖర్చు సప్లయి చేయువారే భరించవలెను.

(4) ఫర్నీచర్ డెలివరీ చేయుటకు పూర్వము అధికారము పొందిన కార్యాలయ ప్రతినిధులు పరిశీలించుటకు అవకాశము కలిగించవలెను. పరిశీలనలో అంగీకారము కాని ఫర్నీచర్ రిజెక్టు చేయబడును.

(5) ఇతర వివరములన్నియు సమితి కార్యాలయములో తెలిసికొనవచ్చును.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్

తేది 9—3—1961. సూర్యాపేట.

Edited Printed and Published by N. Narotham Reddy at the Golkonda Publication Ltd Colony Printing Press Hyderabad (A. P.)